ప్రజాశక్తి

బుధవారం 22 మార్చి 2023 · 8 పేజీలు

ప్రకాశం · బాపట్ల







మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

'వెలిగొండ'పై చిత్తశుద్ధి ఉందా.?

- రూ.101 కోట్లతో ఎలా పూర్తి చేస్తారు?
- జీవో నెం.1 రద్దు చేయాల్సిందే..
- అంగన్‌వాడీలపై నిర్బంధం తగదు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

'ఇరిగేషన్‌కు బడ్జెట్‌లో చూపిన కేటాయింపులు కూడా పూర్తిగా ఖర్చుపెట్టడం లేదు. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.101 కోట్లు ఇస్తే దీన్ని ఎలా పూర్తిచేసి ప్రారంభిస్తారు? వెలిగొండపై నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా? అని ప్రశ్నించారు. నిర్వాసితులకు ప్యాకేజీలు ఇవ్వలేదు. పరిహారాలు, పునరావాసం అన్ని అసంపూర్తిగానే ఉన్నాయి' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారంనాడు ఒంగోలు వచ్చిన ఆయన స్థానిక సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైసిపి ఎమ్మెల్యేలు ప్రతిపక్ష ఎమ్మెల్యే స్వామిపై దాడి చేశారన్నారు. ఇది సరైన చర్య కాదన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రతిపక్షం తొందరపడినా అధికారపక్షం సంయమనంతో ఉండాలన్నారు. జీవో నెం.1 రద్దుచేయాలనే దానిపై చర్చకు నోటీసు ఇవ్వగా దానిపై చర్చకు అంగీకరించకపోవడం సరైనది కాదన్నారు. అన్ని రాజకీయపార్టీలు కూడా దీనిపై ఆందోళనకు పిలుపునివ్వగా ప్రభుత్వం ఎక్కడికక్కడ తీవ్ర నిర్బంధం ప్రయోగించిందన్నారు. వాయిదా ▶ 2లో





విద్యార్థులకు రాగిజావ తాపిస్తున్న కలెక్టర్, జడ్పీ ఛైర్‌పర్సన్, మేయర్

పిల్లల సంపూర్ణ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ▶ 6లో

కొత్త జిల్లాలతో ఒరిగిందేమిటి?

- సుదూర ప్రాంతాల నుంచి ఒంగోలుకు అర్జీదారులు
- దగ్గరలో ఉన్న అద్దంకి, కందుకూరువాసులకు దూరమైన పాలనా కేంద్రాలు
- కొత్త జిల్లాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలూ శూన్యం
- ఉగాదికి కొత్త జిల్లాలు ఏర్పాటై ఏడాది పూర్తి





ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

గతేడాది ఉగాది రోజున కొత్త జిల్లాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీచేసింది. ఆగమేఘాలపై యాభై ఏళ్ల క్రితం ఏర్పాటైన జిల్లా మళ్లీ మూడు ముక్కలైంది. ఏడాది క్రితం జిల్లాల ప్రతిపాదన వచ్చినప్పుడు పారదర్శకంగా లేదనే చర్చ వచ్చింది. ప్రభుత్వం దృష్టికి అనేక ప్రతిపాదనలు వెళ్లాయి. వాటిని ప్రభుత్వం పట్టించుకోలేదు. అభ్యంతరాలు బుట్టదాఖలయ్యాయి. ఆందోళనలు తెరపైకి వచ్చాయి. అన్ని రాజకీయపార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోలేదు. పాలకపక్షం కూడా వీటిని వ్యతిరేకించింది.

ప్రజాభిప్రాయం మేరకు జిల్లాల ఏర్పాటుకు మంత్రి ఆదిమూలపు సురేష్ సహా ఎమ్మెల్యేలు పలువురు లేఖలు ఇచ్చారు. ఇవన్నీ పక్కకుపోయాయి. పార్లమెంటు స్థానాల వారీగానే జిల్లాల ఏర్పాటయ్యాయి. ఏడాదిలో ఫలితం ఏమైనా ఉందని పరిశీలిస్తే ఏమీ లేదు. కొత్తగా వచ్చిందేమీ లేకపోగా ఉన్న సౌకర్యాలు పోయాయి. జిల్లా సమగ్రాభివృద్ధి ఎండమావిగానే మారింది. ఒకప్పుడు మూడు జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాలతో జిల్లా ఏర్పాటైంది. కొన్ని ప్రతిపాదనలు వచ్చాయి. కొన్ని ప్రాజెక్టులు చేపట్టారు. వాటి ఫలాలు అందకకుండానే జనం గడిపారు. ఇప్పుడు కొన్ని నెరవేరే సమయంలో కొత్త జిల్లాల ఏర్పాటు మళ్లీ కొన్నింటిని దూరం చేసిందనే చర్చ ఉంది. వాస్తవం కూడా.. పాలనా సౌలభ్యం పెరగలేదు. ఎందుకంటే వైపాలెం, మార్కాపురం ప్రాంతాల నుంచి ఇప్పటికీ ఒంగోలుకు అర్జీలు తీసుకొని జనం కలెక్టర్ వద్దకు రాక తప్పటం లేదు. నిజంగా సౌలభ్యం కల్పించాలంటే ▶ 3లో

ఇసుక దందాకు బ్రేక్!



- జరుగుమల్లిలో జేపీ కంపెనీకి పూర్తి అనుమతులు
- డైలమాలో పడ్డ వైసిపి నేతలు
- హైదరాబాద్‌లో పంచాయితీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొండపి నియోజకవర్గంలోని జరుగుమల్లి మండలంలోని ఇప్పటివరకు జరుగుతున్న ఇసుక దందాకు ప్రస్తుతం బ్రేక్ పడింది. ఇప్పటివరకు పోలీసులను, రెవెన్యూ అధికారులను, సెబ్ అధికారులను మామూళ్లతో కట్టడి చేసి.. ఇసుక దందాను కొనసాగించారు. జరుగుమల్లి మండలంలోని పాలేరుని అడ్డుపెట్టుకొని ఇసుక దందా సాగిస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ దందాను ప్రోత్సహించడంతో ట్రాక్టర్ యాజమానులు బరితెగించి మరీ రాత్రుల సమయంలో ఇసుక దందా కొనసాగిస్తున్నారు. సబ్ అధికారులకు ట్రాక్టర్‌కు రూ.30 వేల చొప్పున మామూళ్లు ఇచ్చి మరీ ఈ దందా చేస్తున్నారు. గతంలో 'ప్రజాశక్తి'లో 'పాలేరు ఒడ్డున ఇసుక దందా' అనే పేరుతో వచ్చిన న్యూస్‌తో జిల్లా యంత్రాంగం కదిలింది. సెబ్ అధికారులు సైతం దాడులు చేసి పట్టుకున్నారు. తర్వాత మళ్లీ గుట్టుగా దందా చేస్తున్న క్రమంలో ప్రభుత్వం నుంచి జేపీ కంపెనీ ఇసుకకు అనుమతులు తెచ్చుకోవడంతో ప్రస్తుతం జరుగుమల్లి మండలంలోని ఇసుక దందాకు బ్రేకులు పడ్డాయి. జేపీ కంపెనీ ప్రతినిధులు ట్రాక్టర్‌కు రూ.1900 చొప్పున చెల్లించి పాలేరు నుంచి ఇసుక తీసుకుపోవాలని సూచించారు. దీంతో జేపీ కంపెనీ ▶ 2లో

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మార్కాపురం : స్థానిక 'ఎ1 గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాల'లో 'గ్లోబల్ మహోత్సవ్' వేడుకలు జరగనున్నాయి. ఈ నెల 31న ప్రారంభమై ఏప్రిల్ 2 వరకూ మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆ కళాశాల ఛైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్‌అలీబేగ్ 'గ్లోబల్ మహోత్సవ్-2023 గోడపత్రికను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షంషీర్ అలీబేగ్ మాట్లాడుతూ గ్లోబల్ మహోత్సవంలో భాగంగా టెక్నికల్ ఈవెంట్స్ విభాగంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో మరియు మోడల్ మేకింగ్ విభాగాలలో పోటీలు జరుగుతాయన్నారు. క్రీడా విభాగంలో క్రికెట్, క్యారంబోర్డుతో పాటు చెస్ వంటి విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోడపత్రిక ఆవిష్కరణలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీధర్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

సిబ్బంది సంరక్షణకు ప్రత్యేక చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి -ఒంగోలు క్రైం

పోలీసు సిబ్బంది సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్‌పి మల్లిక గర్గ్ తెలిపారు. ఎస్‌పి కార్యాలయంలో ట్రాఫిక్ సిబ్బందికి వేసవి తాపం నుంచి రక్షణపొందేందుకు అవసరమైన వెల్ఫేర్ కిట్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది నిత్యం మండు టెండలో విధులు నిర్వహించడం కష్టంగా ఉంటుందన్నారు. ఎండతీవ్రత నుంచి రక్షణ పొందడం అవసరమని తెలిపారు. ఎండకు డీహైడ్రేషన్ కాకుండా మంచి నీటిని ఎక్కువగా తీసుకోవాలన్నారు. వడదెబ్బకు గురికాకుండా ఒఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి కె.నాగేశ్వరరావు(అడ్మిన్), ఎఆర్ ఎఎస్‌పి అశోక్‌బాబు, ట్రాఫిక్ డిఎస్‌పి పి.శ్రీనివాసరావు, డిఎస్‌బి డిఎస్‌పి బి.మరియదాసు, ఎఆర్ డిఎస్‌పి వెంకటేశ్వర్లరావు, తాలూకా సిఐ శ్రీనివాసరెడ్డి, ఆర్ఐలు ట్రాఫిక్ ఎస్ఐలు , సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసు సిబ్బందికి కిట్లు అందజేస్తున్న ఎస్‌పి

విజేతలకు బహుమతులు అందజేత

దర్శి : స్థానిక ప్రశాంతి హైస్కూల్‌లో రెండు రోజులపాటు కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బాలుర విభాగంలో రాజంపల్లి హైస్కూల్ విద్యార్థులు విన్నర్స్‌గా, ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు రన్నర్స్‌గా నిలిచారు. బాలికల విభాగంలో ఎపిమోడల్ స్కూల్ విద్యార్థినులు విన్నర్స్‌గా, దర్శి బాలికల హైస్కూల్ విద్యార్థినులు రన్నర్స్‌గా నిలిచారు. విజేతలకు ఎస్ఐ రామకృష్ణ, ఎంఇఒ కాకర్ల రఘురామయ్య, డాక్టర్ కోటిరెడ్డి చేతుల మీదుగా మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీ సాంబశివరావు, ప్రశాంతి హైస్కూల్ కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, రాజంపల్లి హైస్కూల్ హెచ్ఎం ఖాదర్‌మస్తాన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రిజిస్టర్ దస్తావేజు పోయినది

బాపట్ల జిల్లా, సంతమగులూరు మండలం బండివారిపాలెం గ్రామానికి చెందిన బండి వాసు తండ్రి వీరయ్య అను వారి పేరుతో నరసరావు పేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము నందు రిజిస్టర్ కాబడిన నెం 18169/2020 గల ఒరిజినల్ విక్రయ దస్తావేజు బండివారిపాలెం నుండి సంత మాగులూరు గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గ మధ్యమున పోయినది. ఎంత వెతికినా కనిపించలేదు. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియ జేయగలరు.

బండి వాసు,తండ్రి వీరయ్య
బండివారిపాలెం
సెల్ నెంబర్ 9986574992

'వెలిగొండ'పై చిత్తశుద్ధి ఉందా?

(మొదటిపేజీ తరువాయి)

తీర్మానంపై చర్చకు అవకాశం ఇవ్వాలా? లేదా? అన్నది స్పీకర్ పరిధిలో ఉందన్నారు. దాడి చేసిన వైసిపి ఎమ్మెల్యేలు స్పీకర్‌ను కాపాడేందుకు వెళ్లామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆయన కాపాడాలని కోరారా? అని ప్రశ్నించారు. మార్షల్స్ ఆ పని చూసుకుంటారన్నారు. అధికారపక్షం ఎమ్మెల్యేలు వచ్చి కొడితే అది బలప్రయోగం మాదిరిగా ఉంటుందే తప్ప సభ సాంప్రదాయాలకు దోహద పడదన్నారు. దీని వల్ల జీవో నెం.1 రద్దు చర్చ పక్కదారి పట్టిందన్నారు. దాడి వ్యవహారం ముందుకు వచ్చిందన్నారు. అంగన్‌వాడీలపైనా తీవ్ర నిర్బంధం తగదని హెచ్చరించారు. విశాఖ, డోన్, గుత్తి, కర్నూలు స్టేషన్లలో రైళ్లలోనే ఆపేశారన్నారు. కర్నూలు స్టేషన్‌లో రైలు నుంచి అంగన్‌వాడీలు దిగితేనే రైలు కదులుతుందని ప్రకటించ చారన్నారు. అసెంబ్లీ సందర్భంగా ధర్నాలు చేయడం సహజమన్నారు. విజయవాడలో ధర్నాచౌక్ మూసేశారని, ఇంతకన్నా అప్రజాస్వామ్యకం ఇంకొకటి లేదన్నారు. అంగన్‌వాడీలు ఇంత సమరశీలంగా ఎందుకు రోడ్డపైకి వచ్చారో ఆలోచించాలన్నారు. తెలంగాణలో కన్నా అదనంగా వేతనం ఇస్తామని సిఎం జగన్ ఇచ్చిన హామీని అమలు చేయనందుకేనన్నారు. వాళ్లను పిలిచి మాట్లాడటం గానీ, ఇస్తామని చెప్పడం గానీ ఇతర ఏ సమాధానం చెప్పనందునే ఆందోళనలకు దిగాల్సి వచ్చిందన్నారు. కాటికాపరులు కూడా 20 వేల మంది వీధుల్లోకి వచ్చి తమను నాలుగోతరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. ఇలాంటి సమస్యలు అసెంబ్లీలో చర్చించకుండా గొడవలకు దిగితే అవన్నీ పక్కదారి పడతాయన్నారు. అదానీ, అంబానీ భార్యలు వస్తే వాళ్లతో నాలుగు గంటలు కూర్చున్నారన్నారు. అదానీ వల్ల దేశప్రతిష్ట దిగజారిందన్నారు. కొత్తగా వారి వల్ల రాష్ట్రానికి ఏమీ మంచి జరగకపోగా పోర్టులు, పరిశ్రమలు వారికి అప్పగిస్తున్నారన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయొద్దని పోరాటాలు చేస్తుంటే పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. వైవి. సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి ఢిల్లీకి డెలిగేషన్‌ను తీసుకుపోతామని చెప్పి దాటేశారన్నారు. ఇప్పుడు కుదరదని చెబుతున్నారని, ప్రైవేటీకరణను ఆపలేమంటూ దాటవేస్తున్నారని అన్నారు. కేంద్రం మొండిగా పోతుంటే ఎంపీలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పార్లమెంటులో నిలదీయాలన్నారు. రాష్ట్రంలో పోర్టులను, ప్రభుత్వ పరిశ్రమలను అదానీ వంటి వాళ్లకు అప్పగించే చర్యలు మానుకోవాలన్నారు. జీవో నెం.1 రద్దు చేయాలన్నారు. అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కారం చేయాలని, కాటికాపరుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. వీటిపై అసెంబ్లీలోనూ చర్చించాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత బట్టబయలైందన్నారు. వైసిపికి వ్యతిరేకంగా ఓటు పడిందన్నారు. అధికారం దుర్వినియోగం చేయడం, డబ్బులు పంచడం వంటి చర్యలకు వైసిపి పాల్పడిందన్నారు. అయినా గ్రాడ్యుయేట్ తీర్పు వైసిపికి వ్యతిరేకంగా ఉందన్నారు. వైసిపిపై వ్యతిరేకతతోనే టిడిపి వైపు చూశారన్నారు. రెండు పార్టీల నడుమ పిడిఎఫ్ పోటీలో లేగదూడగా మారిందన్నారు. గతంలో పిడిఎఫ్ అంటే అన్ని పార్టీలు, సంఘాలు, యూనియన్లు ఉన్నాయన్నారు. ఇప్పుడు రెండు పార్టీలు అభ్యర్థులను దించడంతో ఓట్లు చీలిపోయాయన్నారు. టీచర్ల ఎమ్మెల్సీ విషయంలో వైసిపిని ఓడించాలనే వైఖరి తెలుగుదేశం తీసుకోలేదన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేరే అభ్యర్థికి తెలుగుదేశం మద్దతు ఇవ్వడంతో వైసిపి గెలిచిందన్నారు. రానున్న కాలంలో వైసిపి ప్రజావ్యతిరేక విధానాలు మానుకోకుంటే తన గొయ్యి తానే తీసుకున్నట్లు అవుతుందన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జీవీ.కొండారెడ్డి పాల్గొన్నారు.

ఇసుక దందాకు బ్రేక్!

(మొదటిపేజీ తరువాయి)

ప్రతినిధులతో జరుగుమల్లి మండలంలోని చింతలపాలెం, జరుగుమల్లి గ్రామాల చెందిన నాయకులు, ఇసుక దందా చేసేవాళ్లు వాదనకు దిగారు. మా ఊరిలో ఉన్న ఇసుకకు సంబంధించి ధరలు మాకు అనుకూలంగా ఉండాలని హెచ్చరించారు. జరుగుమల్లి మండలానికి 1700 చొప్పున ఇస్తామని జెపి ప్రతినిధులు ఒప్పందం చేశారు. అవి కుదరదని రూ.1200కు ఇవ్వాలని జరుగుమల్లి వైసిపి నాయకులు కోరారు. దానికి జేపీ ప్రతినిధులు ఒప్పుకోకపోవడంతో మంగళవారం నాడు శింగరాయకొండ, జరుగుమల్లికి చెందిన కొందరు వైసీపీ నాయకులు హైదరాబాదులోని జిల్లాకు చెందిన ఓ ముఖ్య నేతతో సమావేశమయ్యారు. జెపి ప్రతినిధులు ఇసుక విషయంలో ఇబ్బందులు పెడుతున్నారని, ఇప్పటివరకు ఇబ్బందులు లేకుండా ఇసుక తోలుకున్నామని వివరించారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు ప్రకారమే వెళ్లాలని ఆ నాయకులకు ఆయన సూచించడంతో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వైసీపీ టీమ్‌కు ఏమి చేయాలో అర్థం కాక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

61 పొగాకు బేళ్లు తిరస్కరణ

టంగుటూరు : పొగాకు వేలం కేంద్రానికి 982 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 921 బేళ్లు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 61 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.200, అత్యల్ప ధర రూ.176, సరాసరి ధర రూ.198.75 పైసలుగా నమోదైంది.

'రామకృష్ణ' స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-రేపల్లె

చిన్నారుల ఆట పాటల నడుమ రామకృష్ణ పబ్లిక్ స్కూల్ 20వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. రేపల్లెలో రామకృష్ణ పబ్లిక్ స్కూల్‌లో వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో డాక్టర్ చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి రామకృష్ణ పబ్లిక్ స్కూల్ ముందుంటుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తనుగుంట్ల కాశీ విశ్వనాథ గుప్త మాట్లాడుతూ నేటి పోటీయుగంలో విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ప్రతిభ చూపాలని కోరారు. అనంతరం పేద విద్యార్థులు ఐదుగురిని గుర్తించి ఎన్ఆర్ఐ పరుచూరి శ్రీనాథ్ ఒక్కొక్క విద్యార్థికి రూ.5000 చొప్పున పంపిణీ చేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. దేవినేని మల్లికార్జునరావు, పాఠశాల కరస్పాండెంట్ ఆవర్ణ ప్రెసిడెంట్ డాక్టర్ మహేష్ అభినందనలు తెలియజేశారు.

సింగరకొండ అభివృద్ధికి సహకరించా

ట్రస్టుబోర్డు చైర్మన్ కోట శ్రీనివాస్ కుమార్

ప్రజాశక్తి-అద్దంకి

సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందించానని ట్రస్టు బోర్డు చైర్మన్ కోటా శ్రీనివాస్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక సింగరకొండ దేవస్థానం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేవస్థానం ట్రస్ట్ బోర్డుకు ఈ 23వ తేదీకి రెండేళ్లు పూర్తవుతుందని అన్నారు. పాలకమండలి సమయం ముగుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానంలో చేసిన అభివృద్ధి పనుల గురించి వివరాలను ఆయన వెల్లడించారు. దాతల సహాయ సహకారంతో పొంగలిశాల నిర్మాణం, భక్తుల విశ్రాంతి శాల, నిత్య అన్నదాన భవనం ఆధునీకరణ, యాగశాల, ప్రసాదాల పోటు భవనం, పరిపాలనా భవనం, షాపింగ్ కాంప్లెక్స్, కేశఖండనశాల, పబ్లిక్ టాయిలెట్ బ్లాక్ తదితర అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. రూ.1.60 లక్షలతో మారుతీ భవనం ఆధునీకరణ, మాడవీధుల అభివృద్ధితో పాటుగా డ్రైనేజీ పనులు చేపట్టినట్లు తెలిపారు. రూ.8 కోట్లతో దేవస్థానానికి వన్నె తెచ్చే ప్రతిష్టాత్మకమైన రాతి మండపం పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయన్నారు. వచ్చే సింగరకొండ తిరుణాల నాటికి ఈ పనులు పూర్తయ్యే అవకాశం



మాట్లాడుతున్న ట్రస్ట్ బోర్డు చైర్మన్ కోట శ్రీనివాస్ కుమార్

ఉందని అన్నారు. ఈ నెల 23వ తేదీ నాటికి ముగియనున్నది. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు వంకాయల సరస్వతి మాట్లాడుతూ ట్రస్ట్ చైర్మన్‌తో పాటు సభ్యుల సహకారంతో దేవస్థానాన్ని అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పాలక పక్షం ఏర్పడినప్పటి నుంచి కరోనా మహమ్మారి వల్ల మరిన్ని అభివృద్ధి పనులు చేయలేకపోయామని అన్నారు. సంబంధిత నాయకులు రెండో విడత ఈ పాలక పక్షాన్ని కొనసాగిస్తే ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డి, జె హనుమంతరావు, భక్తులు పాల్గొన్నారు.

మద్యం అక్రమ విక్రయాలపై మెరుపు దాడి

ప్రజాశక్తి-చీరాల

ప్రభుత్వ మద్యం దుకాణంలో సేల్స్ మాన్‌గా పనిచేస్తున్న ఓ ప్రబుద్ధుడు మద్యం సీసాలను ఇతర ప్రాంతంలో అక్రమంగా నిల్వలు చేసి విక్రయాలు జరుపుతున్నాడు. అయితే పక్కా సమాచారం అందుకున్న ఎస్ఐ జనార్దన్ సిబ్బందితో మెరుపు దాడులు నిర్వహించి అక్రమ విక్రయాలను అడ్డుకొని సేల్స్‌మాన్‌తో పాటు మరో వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఈపురుపాలెం ఎస్ఐ జనార్దన్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని ఈపూరు పాలెం పోతురాజు శిల సమీపంకు చెందిన సూరగాని బాలచంద్రరావు యూసఫ్ నగర్‌లోని ప్రభుత్వ మద్యం దుకాణంలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్న రాఘవ సాయంతో అధిక మొత్తంలో మద్యం సీసాలు బయటకు తెచ్చి అక్రమంగా నిల్వ చేసి విక్రయిస్తున్నాడు. దీంతో సమాచారం అందుకున్న ఈపూరుపాలెం ఎస్ఐ జనార్ధన్ సిబ్బందితో మంగళవారం తెల్లవారుఝామున దాడులు నిర్వహించి అతని వద్ద 50 క్వార్టర్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని అతడిని అదుపులోకి తీసుకున్నారు. సేల్స్‌మెన్ రాఘవపై కూడా కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు స్థానికులు గుర్తిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు.

గొట్టిపాటి 'ఉగాది' శుభాకాంక్షలు



ప్రజాశక్తి-అద్దంకి: అద్దంకి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి సంస్కృతి, సాంప్రదా యాలకు ఉగాది ప్రతీక అని ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. మంచి చెడులను, కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియ జేస్తుందన్నారు. గడిచిన కాలాన్ని వదలి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదామని అన్నారు. సైకో పాలన ముగింపునకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు నాంది అని పేర్కొన్నారు. వచ్చే ఉగాది నాటికి సైకో పాలన అంతమయ్యి ప్రజా ప్రభుత్వం ఏర్పడు తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

సిఐ అకాల మరణానికి ఎస్‌పి సంతాపం

ప్రజాశక్తి-చీరాల



సిఐకి నివాళి అర్పిస్తున్న ఎస్‌పి వకుల్ జిందాల్

పోలీస్ అధికారి అకాల మరణం కుటుంబానికి మరియు పోలీస్ విభాగానికి తీరని లోటని జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ పేర్కొన్నారు. చీరాల రామనగర్‌కు చెందిన మల్లి నాగేశ్వర రావు(50) నెల్లూరు జిల్లా ఆత్మకూరులో సిఐగా విధులు నిర్వహిస్తూ సోమవారం తీవ్ర గుండెపోటుతో మృతిచెందారు. దీంతో బంధువులు మృతదేహాన్ని సొంతూరైన చీరాల్లోని రామనగర్‌కు తరలించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ మంగళవారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతిపై ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపారు. కుటుంబానికి డిపార్ట్మెంట్ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పీ శ్రీకాంత్, సిఐలు మల్లికార్జునరావు, సోమశేఖర్, రూరల్ సిఐ మల్లికార్జునరావు, ఎస్బీ సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోయిన సెల్ ఫోన్‌లు లభ్యం

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం

చోరీకి గురయిన 5 సెల్ ఫోన్‌లను సంబంధిత వ్యక్తులకు ఎస్ఐ రాజశేఖర్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చోరీకి గురయిన సెల్ ఫోన్‌లను పోలీస్ శాఖ నూతన టెక్నాలజీతో తక్కువ సమయంలోనే కనుగొన్నట్లు తెలిపారు. అనంతరం వాటిని సంబంధిత వ్యక్తులకు అప్పగించామని అన్నారు.

కొత్త జిల్లాలతో ఒరిగిందేమిటి?

(మొదటిపేజీ తరువాయి)

మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలి. దీని కోసం అక్కడ పార్టీలకు అతీతంగా జేఏసీ ఏర్పాటై ఆందోళనలు చేపట్టారు. ప్రభుత్వం పట్టించుకోలేదు. మంత్రి ఆదిమూలపు సురేష్ ఇచ్చిన హామీ అమలు కాలేదు. మంత్రిగా తొలిసారి జిల్లాకు వచ్చినప్పుడు ఆయన మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఇప్పుడు సిఎం మాటకు ఎదురుచెప్పలేక మౌనం దాల్చారు. ఫలితంగా మార్కాపురం కేంద్రంగా జిల్లా కనుమరుగైంది. కొత్త జిల్లాల ఏర్పాటుతో మార్కాపురం డివిజన్‌లోని నియోజకవర్గాలకు ఏ ఫలితం లేకుండా పోయింది. అందరూ జిల్లా కేంద్రం ఒంగోలుకు రాకతప్పడం లేదు. ఆ ప్రాంతానికి ఏ ప్రయోజనం కలగలేదు. కొత్త జిల్లా వచ్చిందనే ఆనందం లేదు. పైగా ఆ ప్రాంతంలో కొత్త జిల్లా పేరుతో ఏమైనా అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టారా? అంటే అదీ లేదు. వెలుగొండ ప్రాజెక్టు నాలుగేళ్ల నుంచీ నడుస్తూనే ఉంది. నిర్వాసితులకు కూడా న్యాయం చేయలేక పోయారు. మార్కాపురం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం నేతలు హామీ ఇచ్చారు. ఇక ఉన్న సౌకర్యాలు కొన్ని నియోజక వర్గాల వారికి పోయాయి. అద్దంకి నియోజక వర్గం బాపట్లలో కలిసింది. ఇప్పుడు ఆ నియోజకవర్గ నేతలు, జనం జిల్లా కేంద్రానికి వెళ్లాలంటేనే సరైన మార్గం లేదు. అద్దంకి సమీపంలో ఉండే వాళ్లంతా ఒంగోలు మీదుగా బస్సులకు వెళుతున్నారు. దూరమైనా ఇదే సౌకర్యంగా ఉందని చెబుతున్నారు. కార్లున్న వారు గ్రోత్‌సెంటర్ నుంచి నాగులుప్పలపాడు మీదుగా చీరాల, బాపట్లకు పోతున్నారు. సంతమాగులూరు, బల్లికురవ మండలాల నేతలకు, జనానికి బాపట్ల పోవాలంటే చాలా ఇబ్బందిగా మారింది. జిల్లా కేంద్రం బాగా దూరమైంది. అద్దంకి నియోజకవర్గ ప్రజానీకం, ప్రజాప్రతినిధులు, అన్ని పార్టీల నేతలు అందరూ ఒంగోలులోనే ఉంచాలని కోరినా ఫలితం లేకుండా పోయింది. కందుకూరు నియోజక వర్గం పరిస్థితీ ఇదే. కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డితో సహా అన్ని మండలాల ప్రజాప్రతినిధులు అందరూ ఒంగోలు వచ్చి కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. కందుకూరును ఒంగోలులోనే ఉంచాలని కోరారు. వీరి అభ్యర్థనలు బుట్టదాఖలయ్యాయి. నెల్లూరుకు కలిపారు. ఇప్పుడు లింగసముద్రం, వలేటివారి పాలెం మండలాల నుంచి నెల్లూరు వెళ్లాలంటే ఎంత ప్రయాసో చెప్పాల్సిన అవసరం లేదు. సమావేశాలకు వెళ్లాలంటే ఎమ్మెల్యే మహీధర్ రెడ్డికి కూడా దూరంగానే మారింది. ఇది సౌలభ్యమా? అనేదీ ఆలోచించాలి. పైగా ఎంతో చరిత్ర ఉన్న కందుకూరు రెవెన్యూ డివిజన్ నామమాత్రంగా మారింది. సౌలభ్యం ఏ విధంగా కలిగిందో ఆలోచించాలి. రామాయపట్నం పోర్టు కోసం జిల్లా ప్రజానీకం ఎన్నో పోరాటాలు చేశారు. అన్ని పార్టీలు దీని కోసం ఉద్యమించాయి. ఇది కూడా దూరమైపోయింది. జనం మదిలో ఎన్నో అసంతృప్తులు మిగిలాయి. కలిసి ఉన్న జనం విడిపోయారు. పాలనా సౌలభ్యం పేరుతో చేసిన ఈ విభజన హేతబద్ధంగా లేదనే చర్చ ఇప్పటికీ కొనసాగుతోంది. కొత్త జిల్లాల్లో పరిశ్రమలు లేవు. ఉపాధి లేదు. సాగునీటి వనరులు కొత్తగా వచ్చినవీ లేవు. పర్యవేక్షణ లేనందున సాగర్ చివరి భూములకు నీరందడం లేదు. విభజనతో ఈ సమస్య ఏమైనా తీరిందా? అంటే అదీ లేదు. సంక్షేమ పథకాలు తప్ప అభివృద్ధి అంటూ ఏమీ కొత్తగా జరగలేదు. ఉద్యోగుల సమస్యలు తీరలేదు. పోలీసుశాఖలో ఇప్పటికీ విభజన వల్ల వందలాది మంది స్థానికత విషయంలో అన్యాయం జరిగిందని వాపోతున్నారు. ఉపాధ్యాయులు గందరగోళంగా ఉన్నారు. సొంత ఊరితో సంబంధం లేకుండా విభజన నాటికి ఎక్కడ పనిచేస్తే ఆ జిల్లాకు కేటాయించారు. అన్ని శాఖల ఉద్యోగులు ఇలాగే ఉన్నారు. వీరంతా ఇప్పుడు అసంతృప్తితో ఉన్నారు. ఇంకా కనిపించని ఎన్నో చిక్కులు కొనసాగుతున్నాయి. రికార్డులు సక్రమంగా లేవు. ఇప్పటికీ భూ వివాదాలు పరిష్కారం కాలేదు. వాటిని అలాగే బదిలీ చేశారు. ఇప్పటికైనా సమగ్ర ప్రణాళికలతో ముందుకు పోవాల్సిన అవసరం ఉంది.

ఉత్తమ పనితీరుకు ఐటిసి అవార్డులు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా గ్రామీణ ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులు ప్రజాప్రతినిధులకు ఐటిసి వారి ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలను అందజేశారు. మంగళవారం గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పీ చైర్మన్ కత్తెర హెన్రీ క్రిష్టినా ఉత్తమ పురస్కారాలను అందజేశారు. మండల పరిధిలోని తుమ్మలపాలెం గ్రామ సర్పంచ్ చీరాల చెంచుదేవి, చెరుకుపల్లి ఎంపీడీవో బి శ్రీనివాసరావు, యుపిఆర్ అండ్ ఆర్‌డిజి మురళీకృష్ణ, జి సునీల్ కుమార్, కొత్ర నాంచారయ్య, బ్రహ్మారెడ్డి తదితరులకు ఐటిసి అవార్డులు పంపిణీ చేశారు. అవార్డు అందుకున్న వారిని అధికారులు ప్రజాప్రతినిధులు పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

వైద్య శిబిరంలో 250 మందికి పరీక్షలు

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని చిన్న మల్లవరం ఎంపిపి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఒంగోలు కిమ్స్ వైద్యశాల వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. పేద ప్రజలు శిబిరం దగ్గరకు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు చిన్న మల్లవరం గ్రామ సర్పంచ్ చిలుకూరి వీరయ్య తెలిపినారు. ఈ వైద్య శిబిరంలో కిమ్స్ వైద్యులు డాక్టర్ పి రామాంజనేయులు సుమారు 250 మంది రోగులను పరిక్షించి వారికి షుగరు, బిపి, ఈసిజి పరీక్షలు నిర్వహించి, వారందరికీ ఒక వారం రోజులకు సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ డెయిరీ చైర్మన్ బాలిన రామసుబ్బారావు, కొండ్రగుంట వెంకట రమణ, చిలుకూరి అనంతరామయ్య తమవంతు సహకారాన్ని అందించారు. మెరుగయిన వైద్యం కోసం షుమారు 20 మందిని, ఒంగోలులోని కిమ్స్ వైద్యశాలకు సిఫార్స్ చేశారు. కార్యక్రమంలో వైద్య శిబిర సమన్వయకర్త తాళ్లూరి రామాంజనేయులు, కిమ్స్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పి కాలేషావలి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-కనిగిరి

ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన కనిగిరి మండలం అడ్డరోడ్డు సమీపంలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. కనిగిరి మండలం నారపురెడ్డిపల్లికి చెందిన మోహన్‌రెడ్డి(35) తనకు చెందిన ఇటుకబట్టీ వద్ద మట్టిని కలిపే యంత్రంతో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు ఆయంత్రం తిరగబడింది. యంత్రం కింద పడటంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని రోదించిన తీరు స్థానికులను కలచివేసింది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా స్రవంతి

ప్రజాశక్తి-నిజాంపట్నం

జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినందుకు మండలంలోని ఆముదాలపల్లి పంచాయతీ కార్యదర్శి స్రవంతికు ఉగాది పురస్కారం లభించింది. మంగళవారం గుంటూరులో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెన్రీక్రిస్టినా చేతుల మీదుగా స్రవంతి ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా పురస్కారం అందుకున్న స్రవంతిను పలువురు అభినందించారు.

శ్రీనిధి రికవరీ నూరు శాతం ఉండాలి

ప్రజాశక్తి-పంగులూరు: శ్రీనిధి రికవరీలు ఈ నెలాఖరుకు నూరు శాతం వసూలు చేయాలని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ రవికుమార్ అన్నారు. మంగళవారం పంగులూరులోని వెలుగు కార్యాలయంలో విఓఏల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ జగనన్న కాలనీలో ఇల్లు నిర్మించుకునే విధంగా చూడాలని కోరారు. గ్రామాల్లో రైతు గ్రూపులు ఏర్పాటు చేయాలని, సిఐఎఫ్, ఉన్నతి, రికవరీలు పెంచాలని అన్నారు. ప్రతి ఒక్కరూ రికవరీలపై దృష్టి పెట్టి నూరు శాతం అయ్యేవిధంగా చేయాలన్నారు. కొండమంజులూరు, నూజిల్లపల్లి, తూర్పు తక్కెళ్లపాడు, విఓఏలు సరిగా చేయటం లేదని అన్నారు. ఏపిఎం జ్యోతి ప్రసాద్ బాబు మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా ఈ నెల 25వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వైఎస్సార్ చేయూత ప్రమీల, ఏజీఎం శ్రీనిధి నాగబాబు, ఏటీఎం శ్రీనిధి నాగశంకర్, ఎఫ్‌పిఓ ఏపిఎం రామకృష్ణ, ఎల్‌సి భాస్కర్, సీసీలు, విఓఏలు పాల్గొన్నారు.

ఎంపీడీవో నాగలక్ష్మికి ఉగాది పురస్కారం

ప్రజాశక్తి-నిజాంపట్నం

జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా గ్రామీణ ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన నిజాంపట్నం ఎంపీడీవో ఎన్ నాగలక్ష్మికు ఉత్తమ ఎంపీడీవోగా ఉగాది పురస్కారం లభించింది. మంగళవారం గుంటూరులో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా, వైస్ చైర్మన్ బత్తుల అనురాధ, ఐటిసి ఉన్నతాధికారుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న ఎంపీడీవో ఎన్ నాగలక్ష్మికి పలువురు అభినందించారు.

26న గంగవరంలో మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి-పంగులూరు

గంగవరం ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో, ప్రతి రెండు నెలలకు ఒకసారి జరిగే రెగ్యులర్ మెడికల్ క్యాంపు, ఈ నెల 26వ తేదీ ఆదివారం జరుగుతుందని మెడికల్ క్యాంపు కన్వీనర్ కే బాలచందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గంగవరంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని, షుగరు, బిపి ఉన్నవారు ఈ క్యాంపులోకి వచ్చి డాక్టర్‌తో చెకప్ చేయించుకొని నెలకు 100 రూపాయలు చొప్పున, రెండు నెలలకు సరిపడా మందులు 200 రూపాయలకే పొందవచ్చని అన్నారు. పేదల ఆరోగ్యం కాపాడేందుకు ఈ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు బాలచందర్ చెప్పారు. మంచి అనుభవం కలిగిన డాక్టర్లు ఈ క్యాంపునకు వస్తున్నారని, కరి సత్యనారాయణరావు మాస్టారు స్మారకార్థం ఆయన కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో ఈ నెల మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మెడికల్ క్యాంపును గంగవరం ప్రాంత ప్రజలంతా ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి బి బాబు నాయక్

ఇష్టంగా చదివితే ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి-అద్దంకి

విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి బి బాబు నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌బిఐ రోడ్డులో గల గురుకుల పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి బి బాబు నాయక్ హాజరై మాట్లాడారు. గురుకుల పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ప్రస్తుత సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. మీరు కూడా అవకాశాలను అందిపుచ్చుకొని మంచి వ్యక్తిత్వం గల పౌరులుగా ఎదగాలని కోరారు. గురుకుల పాఠశాలలో క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఆహారం పరిశుభ్రంగా ఉండాలని, తాగునీరు వృథా చేయరాదని సూచించారు. విద్యార్థులకు ప్రాథమిక హక్కులు, విధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాదెండ్ల హరిబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, పాఠశాల ప్రిన్సిపాల్ పురుషోత్తం, వార్డెన్ నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.


నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

ఘనంగా 'పది' విద్యార్థులకు వీడ్కోలు

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం

మండలంలోని ఛందోలు గ్రామంలోని నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. పాఠశాలలో విద్యార్థుల అనుభవాలు ఒకరికొకరు పంచుకున్నారు. పాఠశాలను వీడి పై చదువులకు వెళ్లటం ఆనందం అయినా పాఠశాలతో, ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధం మరువలేనిది అని అన్నారు. 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు తమకు ఉపాధ్యాయులు మార్గదర్శులుగా ఉంటూ తమకు ఇష్టమైన రంగాలలో ఎలా రాణించాలో ధైర్యం చెప్పి ప్రోత్సాహం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధరరావు, జయకుమార్, పద్మారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాపట్లలో ఆశా వర్కర్ల ధర్నా

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

ప్రజాశక్తి-బాపట్ల

ఆశా వర్కర్ల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని సిఐటియు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ అన్నారు. మంగళవారం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోరుతూ బాపట్ల జిల్లా బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద ఆశావర్కర్ల యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం డిఎంహెచ్ఓ కార్యాలయ సూపరింటెండెంటుకు వినతిపత్రాన్ని అందజేశారు. ధర్నాకు ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మజుందార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రోజూ వారి ఆశా వర్కర్ల సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. పని భారం రోజురోజుకీ పెరుగుతోందని అన్నారు. ఆశా వర్కర్లకు సంబంధంలేని పనులు చేయించరాదని అన్నారు. ఆశా వర్కర్ల నియామకాలు ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. అక్రమ తొలగింపులు, వేధింపులు, రాజకీయ జోక్యం నిలువరించాలని పేర్కొన్నారు. విధినిర్వహణలో మరణించిన కుటుంబాలకు ఆశావర్కర్ల నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలన్నారు. విలేజ్ హెల్త్ క్లినిక్, సచివాలయ విధులను ఆశా వర్కర్లతో చేయించరాదన్నారు. ఆశావర్కర్లకు సెలవులు మంజూరు చేయాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని కోరారు. రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. 104 ఉద్యోగుల కోసం ఆశా వర్కర్లతో ఎలాంటి అదనపు ఖర్చులు చేయించరాదని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ ఆశాలకు ఇచ్చిన ఫోన్లు పని చేయటం లేదు. ఆ ఫోన్లతో పని చేయాలని జిల్లాలో అధికారాలు ఒత్తిడి చేస్తున్నారన్నారు. సచివాలయంతో సంబంధం లేకపోయినా సాయంత్రం 5 వరకు సచివాలయంలో ఉండాలనే నిబంధనలు పెడుతున్నారు. ఎన్‌సిడిసిడి సర్వే ఆశా వర్కర్లే చేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఆశ వర్కర్లు పడుతున్న ఇబ్బందులను గుర్తించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అద్యక్షుడు సిహెచ్ మణిలాల్, జిల్లా ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు వెంకటశ్వరమ్మ, ఝాన్సీ, రాధ, సకీన, సువార్త, సీఐటీయూ జిల్లా నాయకులు జె శామ్యూలు, కె శరత్ పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తలు, మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్



అప్పారికి నివాళి అర్పిస్తున్న యుటిఎఫ్ నాయకులు

అప్పారి వెంకటస్వామికి ఘన నివాళి

ప్రజాశక్తి-మేదరమెట్ల: మండలంలోని మేదరమెట్ల గ్రామంలో యుటిఎఫ్ కార్యాలయంలో అప్పారి వెంకటస్వామి 21వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి. హరిబాబు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు కె పోతురాజు, బొనిగల శ్రీనివాసరావు, ఓ శ్రీనివాసరావు, ఎల్ వెంకటేశ్వరరెడ్డి, టీ ప్రసాద్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ ఖోఖో పోటీల..

పర్యవేక్షణ అధికారిగా సీతారామిరెడ్డి



ప్రజాశక్తి-పంగులూరు: అస్సాం రాష్ట్రంలోని గౌహతి పట్టణంలో ఈ నెల 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జరుగుతున్న 4వ ఏషియన్ అంతర్జాతీయ ఖోఖో టోర్న మెంటుకు ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి ప్రకాశం జిల్లా జె పంగులూరు గ్రామంలోని మాగుంట సుబ్బరామిరెడ్డి బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్, రాష్ట్ర ఖోఖో కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి పర్యవేక్షణాధికారిగా నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం రాష్ట్ర ఖోఖో కార్యదర్శిగా, జాతీయ స్థాయిలో ఖోఖో ఫెడరేషన్ ఉపాధ్యక్షులుగా, సౌత్ ఇండియా ఖోఖో చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. తనకు జాతీయస్థాయి ఖోఖో పోటీల పర్యవేక్షణాధికారిగా అవకాశం కల్పించిన కేకేఎఫ్ఐ కార్యదర్శి ఎంఎస్ త్యాగి, అధ్యక్షులు సుదాన్ష మిట్టల్‌కు సీతారామిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. సీతారామిరెడ్డిని రాష్ట్ర ఖోఖో చైర్మన్ డాక్టర్ బాచిన చెంచు గరటయ్య, అధ్యక్షులు టిఎస్ఆర్‌కె ప్రసాదు, చీఫ్ ప్యాట్రన్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంఎస్ఆర్ కళాశాలల చైర్మన్, ఒంగోలు ఎంపీ, మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య, పంగులూరు గ్రామస్తులు అభినందించారు.

మిన్నేకల్లు గ్రామంలో పోషణ పక్వాడ

ప్రజాశక్తి-సంతమాగులూరు: గర్భిణులు, బాలింతలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన చిరుధాన్యాలతో ఆహారాన్ని తయారు చేసుకుని తినాలని సిడిపిఒ డి సుధ తెలిపారు. మంగళవారం ఆమె మిన్నేకల్లు, వెల్లలచెరువు గ్రామాలలోని అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషక విలువలు కలిగిన ఆహారం పట్ల బాలింతలు, గర్భిణులకు, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాలతో ఆహారాన్ని డెమో చేసి చూపించారు. ఆయా గ్రామాల సర్పంచులు గోవిందమ్మ, శ్రీను, శ్రీకృష్ణ పానకాలు, సూపర్ వైజర్‌లు ప్రమీల, నాగరాజకుమారి, ఎఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


మత్స్య సంపద యోజన వాహనాలను పంపిణీ చేస్తున్న కోన రఘుపతి

మత్స్యకారుల జీవనోపాధికి ప్రత్యేక పథకాలు: కోన

ప్రజాశక్తి-బాపట్ల

మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా వారి జీవనోపాధిని మరింతగా పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం మత్స్య సంపద యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. మంగళవారం ఆయన స్వగృహం వద్ద మత్స్యకార లబ్ధిదారులకు ఇన్సులేటెడ్ నాలుగు చక్రాల వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 40 నుంచి 60 శాతం సబ్సిడీపై ఇన్సులేటెడ్ వాహనాల ద్వారా ఉపాధి పొందేందుకు ఆయా వాహనాలకు యజమానులను చేస్తామని అన్నారు. వీరితో పాటు మరి కొంతమందికి మత్స్య పరిశ్రమ ద్వారా జీవనోపాధి కల్పించే అవకాశాలు మెండుగా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి టి సురేష్, మత్స్యశాఖ సహాయ సంచాలకులు పి గాలిదేవుడు, కార్పొరేషన్ డైరెక్టర్ కన్నా మామిడయ్య, ముత్తాయపాలెం, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఎం రవీంద్ర, బాపట్ల మత్స్య శాఖ అభివృద్ధి అధికారి పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీతో పేదలకు కార్పొరేట్ వైద్యం

ప్రజాశక్తి-చీరాల

హెర్నియా సమస్యతో బాధపడుతున్న వారు నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్యశ్రీ వైద్య సేవల ద్వారా ఉచిత వైద్యాన్ని ఉపయోగించుకోవాలని డాక్టర్ గవిని లక్ష్మీనారాయణ కోరారు. శ్రీ కామాక్షి కేర్ హాస్పటల్‌లో మంగళవారం నిర్వహించిన ఉచిత హెర్నియా వైద్య శిబిరంలో సుమారు 53 మందికి కన్సల్టేషన్, రక్త పరీక్షలు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కామాక్షి కేర్ హాస్పటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ అవసరమైన వారికి డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేస్తున్నామని తెలిపారు. అన్ని రకాల ఎముకల ఆపరేషన్లు, జనరల్, లాప్రోస్కోపి ఆపరేషన్లు, కిడ్నీలో రాళ్ల ఆపరేషన్లు, చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్లు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా తమ హాస్పటల్లో అందిస్తున్నామని పేర్కొన్నారు. రోగి చేరిన 24 గంటలలోపే ఆపరేషన్‌కు సబంధించిన అనుమతులను ట్రస్ట్ అందజేస్తుందని తెలిపారు. డాక్టర్ గవిని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ హెర్నియా సమస్యలతో బాధపడుతున్న వారు నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి ఆరోగ్యశ్రీ సేవల ద్వారా ఉచిత వైద్య సేవలు ఉపయోగించుకోవాలని, శ్రీ కామాక్షి కేర్ హాస్పటల్‌లో నిరంతర పరివేక్షణలో వైద్యులు అందుబాటులో ఉన్నారని, హెర్నియా ఉన్నవారికి ఉచిత ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఫిజీషియన్ డాక్టర్ తులసీరాం, ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ ముఖేష్ రెడ్డి, హాస్పటల్ జీఎం తాడివలస సురేష్, ఆరోగ్యమిత్ర అనిల్, బోయజ్, శ్రీ కామాక్షి కేర్ హాస్పటల్ వైద్య సిబ్బంది, హెర్నియా రోగులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ గవిని లక్ష్మీనారాయణ

టిడిపి నాయకుల నిరసన

శింగరాయకొండ : అసెంబ్లీలో కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి దాడిని నిరసిస్తూ స్థానిక డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. తొలుత అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి కొండయ్య ,సుదర్శి ప్రసాదరావు, నూతలపాటి చైతన్య , గర్నపూడి సుబ్రహ్మణ్యం, రమేష్, పాల్గొన్నారు.

కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రకాశంకు నష్టం

ఒంగోలు సబర్బన్ : కొత్తజిల్లాల ఏర్పాటుతో ప్రకాశం జిల్లాకు తీవ్ర నష్టం జరిగిందని, తిరిగి కందుకూరు, రామాయపట్నం ఓడరేవును జిల్లాలో కలపాలని ఒంగోలు సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా మధు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా ప్రకాశం జిల్లాను మూడు ముక్కలు చేసి నేటికి ఏడాది పూర్తి అయినట్లు తెలిపారు. జిల్లాను మూడు ముక్కలు చేసినందున ప్రకాశం జిల్లా, ఒంగోలు నగరానికి తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా అందరూ ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

కామ్రేడ్ లక్ష్మిరెడ్డి ఆశయ సాధనకు కృషి

వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి-కనిగిరి

కామ్రేడ్ సూరసాని లక్ష్మిరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని సిపిఎం జిల్లా నాయకులు జాలా అంజయ్య, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి,యుటిఎఫ్ నాయకుడు మీగడ వెంకటేశ్వరరెడ్డి కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో విశ్రాంత ఎడిఎ కామ్రేడ్ సూరసాని లక్ష్మిరెడ్డి 4వ వర్ధంతి సభ వి.మాలకొండారెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మిరెడ్డి విద్యార్థి దశనుంచే వామపక్ష భావజాలంతో ప్రజల సమస్యలపై నిర్వహించిన ఉద్యమాలలో కీలకంగా వ్యవహరించారన్నారు. వ్యవసాయాధికారిగా రైతులకు అనేక రకాల సేవలు అందించారన్నారు. ఆజాత శత్రువుగా ప్రజలమనిషిగా మంచిపేరు ప్రతిష్టలు సంపాదించుకొన్న గొప్పవ్యక్తి లక్ష్మిరెడ్డి కొనియాడారు. తొలుత లక్ష్మిరెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎంఇఒ మాలకొండారెడ్డి, సిపిఎం నాయకులు పిల్లి తిప్పారెడ్డి,పిసి. కేశవరావు, బడుగు వెంకటేశ్వర్లు, జి. శ్రీను, ముక్కు బాలకృష్ణారెడ్డి, ఎస్.పిచ్చిరెడ్డి, లక్ష్మిరెడ్డి కుటుంబ సభ్యులు తిరుపతమ్మ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి

ప్రభుత్వ పాఠశాలల పటిష్టతే లక్ష్యం : బూచేపల్లి

ప్రజాశక్తి-చీమకుర్తి

ప్రభుత్వ పాఠశాలల పటిష్టతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థి లకు రాగిజావ అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, వైసిపి పట్టణ అధ్యక్షుడు కె. శేఖరరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు దాసరి సుబ్బారావు,ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, చల్లా శ్రీనివాస్, శివపార్వతి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో...

ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, జెవివి జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ జవహర్, ఎంఇఒ రవి విద్యార్థులకు రాగి జావ అందజేశారు. పాటిమీదపాలెం ప్రాథమిక పాఠశాలలో ఎంపిటిసి కూడల అంజలి, విద్యా కమిటీ చైర్మన్ బిళ్లా శ్రీను విద్యార్థులకు రాగిజావ అందజేశారు. **కనిగిరి :** జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రాగిజావ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపి మోడల్ స్కూల్ ఎస్‌ఎంసి చైర్మన్ గోపిశెట్టి బాల చెన్నారావు,ప్రిన్సిపల్ రమణయ్య, ఉపాధ్యాయులు కిషోర్,రత్నరాజు, పాపారావు, జాన్, రవి, వకులాదేవి, రమ్యగీత,రామకృష్ణ,సతీష్ పాల్గొన్నారు. మండల పరిధిలోని పాతపాడు జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థి లకు ఎంపిటిసి అట్లా రామచంద్రారెడ్డి ,ఎస్‌ఎంసి చైర్మన్ ద్వారశిల వెంకటరెడ్డి రాగిజావ అందజేశారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసాచారి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు. **శింగరాయకొండ :** విద్యార్థులకు రాగిజావ ద్వారా మంచి ఆరోగ్యమని కలుగుతుందని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ తెలిపారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాగిజావ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దుంప భారతి, ఎంపిటిసి సోమిశెట్టి వాసవి, ఉప సర్పంచి ఎస్.కె కరిమున్ , పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుబ్బారావు పాల్గొన్నారు. **దొనకొండ :** జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగి జావ అం,జేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ఎన్. సాంబశివరావు, ఎంపిపి ఉషామురళీ, సర్పంచి కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు, పిఎంసి చైర్మన్ ఇందిరా రాణి, వైస్ చైర్మన్ సుధీర్ పాల్గొన్నారు. **తర్లుపాడు :** జగనన్న గోరుముద్దలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు రాగి జావ అందించే కార్యక్రమాన్ని ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి, సర్పంచి పల్లెపోగు వరాలు ప్రారంభించారు. సీతానాగులవరం ప్రాథమిక పాఠశాలలో సర్పంచి తాటికొండ ఆంజనేయులు, సురేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సర్పంచి గుండెబోమ్ము నవ్య,



చీమకుర్తిలో రాగి జావ అందజేస్తున్న జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ఎంఇఒ దేవరకొండ సుజాత విద్యార్థులకు రాగి జావ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సూరెడ్డి సుబ్బారెడ్డి, ఉపసర్పంచి వెన్నా పెద్దసత్యనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయడు మాధవి, సీతానాగులవరం ప్రధానోపాధ్యాయుడు మేడబలిమి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **పిసిపల్లి :** మండలంలోని పెద అలవలపాడు పాఠశాలో విద్యార్థులకు రాగి జావ అందజేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.కరుణకుమారి, వైస్ ఎంపిపి చెరుకూరి సతీష్, స్కూల్ కమిటీ చైర్మన్ చెన్నుపాటి వెంకటేశ్వర్లు, డబ్బుగొట్టు భాస్కర్, మాజీ సర్పంచి వడ్డెంపూడి శ్రీను, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు. **హనుమంతునిపాడు :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, సర్పంచి కత్తి రాజారావు, ఉపసర్పంచి కత్తి కిషోర్, హెచ్‌ఎం సురేష్ విద్యార్థులకు రాగిజావ అందజేశారు. **కంభం రూరల్ :** మండల పరిధిలోని కందులాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగి జావ అందజేశారు. ఈ కార్యమంలో ఎంపిపి చేగిరెడ్డి తులసమ్మ, సర్పంచి బి. రజిని, ఎంఇఒ బి. మల్యాద్రి, ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాసరావు, ఎంపిటిసి సుజాత, సిఆర్‌పిలు మురళీమోహన్, రవీంద్ర నాయక్ పాల్గొన్నారు. **పెద్దారవీడు :** మండల పరిధిలోని సుంకేసుల మండల పరిషత్ ప్రాథమిక స్పెషల్ మరియు జనరల్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో సర్పంచుల సంఘం మండల ఉపాధ్యక్షుడు, సుంకేసుల సర్పంచి గుడ్డెపోగు రమేష్, పిఎంసి చైర్మన్లు రాగి జావ అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ దర్శనం గురవయ్య, నారారెడ్డి, పోలురాజు, హెచ్‌ఎం సత్యనారాయణరెడ్డి, కళాధర్ పాల్గొన్నారు. **జరుగుమల్లి :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మెన్ కె.ఆదిలక్ష్మి రాగి జావ పంపిణీ చేశారు. పాఠశాలోని ఆంగ్ల ఉపాధ్యాయుడు ఎస్.కోటేశ్వరరావు విద్యార్థులకు రాగి జావ తాగేందుకు రూ.10,000 విలువైన స్టీలు గ్లాసులు బహూకరించారు. ఈ సందర్భంగా ఆంగ్ల ఉపాధ్యాయుడు శ్రీనివాసరావును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీనివాసరావు, పాఠశాల కమిటీ చైర్మన్ ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు. **పెద్దదోర్నాల :** జస్థానిక ఎంపిపి మెయిన్ పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచి చిత్తూరి హారిక ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి లతాబాయి, ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, ఎంఇఒ మస్తాన్ నాయక్, వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి, చంద్రకాంత్ నాయక్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు :** మండలంలోని నిడమానూరు కూనంరామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాగి జావ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఈదర దేవసేన, ఉపసర్పంచి రమణారెడ్డి పాల్గొన్నారు. **సంతనూతలపాడు రూరల్ :** స్థానిక జడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు జడ్‌పిటిసి దుంపా రమణమ్మ రాగి జావ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి విజయ, సర్పంచి దర్శి నాగమణి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు, ఉపాధ్యాయకులు పాల్గొన్నారు. వడ్డెరపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్టీల్ గ్లాసులను వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుంచాల సింగయ్య, వైఎస్ ఎంపిపి రాగమ్మ , టి. మోహన్ రావు పాల్గొన్నారు. **మర్రిపూడి :** మండల ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిపి వాకా వెంకటరెడ్డి విద్యార్థులకు రాగిజావ అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒరంగయ్య, మర్రిపూడి సర్పంచి కదిరి భాస్కరరావు పాల్గొన్నారు. **పొదిలి :** స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థులకు మర్రిపూడి ఎంపిపి వాకా వెంకటరెడ్డి రాగి జావ అందజేశారు.. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, ఉద్యోగ సంఘ నాయకులు గూడూరు వినోద్ కుమార్, తుమ్మగుంట సర్పంచి నారాయణరెడ్డి, జాకీర్, విద్యార్థులు పాల్గొన్నారు. జువ్వలేరు పభుత్వ పాఠశాలలో విద్యాకమిటీ చైర్మన్ చల్లా వెంకట రామిరెడ్డి, ఉపాధ్యాయుడు ఎలిబనేజర్ విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. **మార్కాపురం :** విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ తెలిపారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా అదనపు పౌష్టికాహారంగా రాగిజావ పంపిణీని మున్సిపల్ సెంట్రల్ స్కూల్‌లో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దారివేముల హర్షితబాబి, ప్రధానోపాధ్యాయులు శేష యోగయ్య తదితరులు పాల్గొన్నారు. **దర్శి :** జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పోతకమూరు హైస్కూల్ విద్యార్థులకు రాగిజావ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సోము దుర్గారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బండ్లమూడి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చీమకుర్తి

ఆన్‌లైన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్ పోటీలలో బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు మద్దాళి విశ్వభారతి పర్యవేక్షణలో విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టులను ఆన్‌లైన్‌లో పోటీలకు పంపారు. అందులో భాగంగా దొరబాబు,సురేష్‌కు బంగారు, నాగప్రసన్న ,అజయ్‌కుమార్‌కు సిల్వర్. చంద్రహాసిని, మహేష్ కాంస్య పతకాలు, సర్టిఫికెట్లు దక్కాయి. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు కాంతారావు, సైన్స్ ఉపాధ్యాయురాలు విశ్వభారతి, ఇతర ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.

ఉగాది పురస్కారాలు అందజేత

ప్రజాశక్తి-చీమకుర్తి

ఉగాది పండుగ సందర్భంగా అభయకళారాధన సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులకు ఉగాది పురస్కారాలు మంగళవారం అందజేశారు. సాక్షిరామలింగేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ సూదివెంకటరావు చేతుల మీదుగా అర్చకులకు పంచాంగాలు, పురస్కారాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అభయకళారాధన సంస్థ అధ్యక్షుడు మద్దాళి మాధవరావు, అర్చకులు చేకూరి సుబ్బరామయ్య, ఇలపావులూరి శర్మ, రామకృష్ణశర్మ, ప్రసన్న శర్మ, శ్రీరామమూర్తి, హేమంతాచార్యులు, కొలిపర్తి సోమసుందరరావు పాల్గొన్నారు.

అలరించిన శతావధానం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

లయన్స్ క్లబ్ ఆప్ ఒంగోలు సిటిజన్స్ వారి ఆధ్వర్యంలో ఫ్యాన్సీగూడ్స్ మర్చంట్ అసోసియేషన్ హాల్‌లో శతావధానం కార్యక్రమంలో భాగంగా రెండోరోజు వర్ణన అంశంపై 25 పచ్ఛకులు అనేక సమస్యలను ప్రస్తావించారు. విశేషమైన భావాలతో అవధాని డాక్టర్ బులుసు అపర్ణ పద్యాలను చెప్పి సభను రంజింపజేశారు. టంగుటూరు ప్రకాశం పంతులు, శ్రీకష్ణ దేవరాయలు, శ్రీనాథుడు, ఎర్రన, రైతుల దుస్థితిని, సైనికులు సేవలను గురించి చెప్పిన పద్యాలు ఆలోచింపజేశాయి. పొన్నూరు శ్రీనివాస్ అప్రస్తుత ప్రసంగం అంశం నిర్వహించి సభలో నవ్వుల పువ్వులు పూయించారు. ఈ కార్యక్రమంలో సంచాలకులు సహస్రావధాని డాక్టర్ కడిమెళ్ళ వరప్రసాద్, సమన్వయ కర్త డాక్టర్ నూనె అంకమ్మరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నైనాల రామకష్ణ, భువనగిరి పురుషోత్తం,ఎం.కష్ణ కిషోర్, శాస్త్రి, యువి.రత్నం, కె.అనిల్ కుమారసూరి, గుంటూరు సత్యనారాయణ, వడ్లమాను మురళీ మోహన్, లెవీ ప్రసాద్ పాల్గొన్నారు

ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని వివిధ వర్గాలకు చెందిన మహిళల నుంచి ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత–2023 పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగర పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణ, పెరటి మొక్కలు, మిద్దె తోటల పెంపకం, ప్లాస్టిక్‌కు ప్రత్యాన్నాయ వస్తువుల తయారీ మొదలగు వాటిలో ప్రతిభను కనపరిచిన మహిళలకు ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత–2023 అవార్డులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. స్వయం సహాయక సభ్యులు, మైక్రో ఎంటర్‌ప్రైజెస్, నాన్ గజిటెడ్ ఆర్గనైజేషన్‌లో పనిచేస్తున్న వారు అవార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 24లోపు నగరపాలక సంస్థ కార్యలయంలోని మెప్మా విభాగంలో తమ దరఖాస్తులు అందజేయాలన్నారు.

సచివాలయాల్లో తనిఖీ

నగరంలోని నీలాయపాలెం, గోపాలనగర్ సచివాలయాలను నగర పాలక సంస్థ ఎం. వెంకటేశ్వరరావు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటిపన్నుల వసూలు, ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. కమిషనర్ వెంట కార్పొరేషన్ ఇంజనీర్ కె. మాల్యాద్రి, స్థానిక కార్పొరేటర్ చల్లా తిరుమలరావు ఉన్నారు.

విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు

ప్రజాశక్తి- యర్రగొండపాలెం

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సామ్యూన్ జాన్ అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రాగిజావ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, సర్పంచి రామావత్ అరుణాబాయి, ఎంఇఒ ఆంజనేయులు, ఎస్ఐ జి. కోటయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నాగమూర్తి, బ్రహ్మయ్య, రామా నాయక్, భాస్కర్, సత్యనారాయణ, పెద్ద బాదరయ్య, మంత్రూ నాయక్, రామ కాసులు నాయక్ పాల్గొన్నారు.

జాళ్లపాలెం తిరునాళ్లకు ఏర్పాట్లు

ప్రజాశక్తి -కొండపి

మండల పరిధిలోని జాళ్లపాలెం గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల బుధవారం నిర్వహించనున్నారు. అందులో భాగంగా ఏర్పాటు పూర్తి చేశారు. తిరునాళ్ల సందర్భంగా 6 విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం కందుకూరు, ఒంగోలు, పొదిలి డిపోల నుంచి 80 ప్రత్యేక బస్సు సర్వీసులు జాళ్లపాలెంకు నడుపుతున్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొండపి సర్కిల్ సిఐ మాతంగి శ్రీనివాసరావు , కొండపి సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. తిరునాళ్ల సందర్భంగా వివిధ సామాజిక వర్గాల ఆధ్వర్యంలో అన్నదానం, తాగునీరు తదితరు సౌకర్యాలు కల్పిస్తున్నారు.

ఉపాధి పనులు పరిశీలన

ప్రజాశక్తి-టంగుటూరు

2023-24 ఆర్థిక సంవత్సరంలో అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె. శీనారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని జయవరం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరును పరిశీలించారు. అనంతరం పీడీ మాట్లాడుతూ ప్రతి కూలికి 100 రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. అనంతరం ఉపాధి పథకం ద్వారా కాకుటూరువారిపాలెం గ్రామ రైతు అంకమ్మ చౌదరి సాగుచేసిన మామిడి తోటను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎపిఒ ఎం సుభాషిణి, ఇసి దివికుమార్, ఎఫ్ఎ పవన్ కుమార్ పాల్గొన్నారు.

26న ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-దర్శి

స్థానిక పిజిఎన్ కాంప్లెక్స్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 26న నిర్వహిస్తున్న మెగా మెడికల్ క్యాంపును జయప్రదం చేయాలని దర్శి డిఎస్‌పి నారాయణస్వామిరెడ్డి తెలిపారు. ఉచిత వైద్యశిబిరానికి సంబంధించిన కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఝాన్సీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ కోటిరెడ్డి, రోటరీ క్లబ్ కార్యదర్శి రెడ్డిమాసు శ్రీనివాసరావు, సభ్యులు రాజారెడ్డి, పేరిరెడ్డి, నారాయణరెడ్డి, శివకోటిరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

పెద్దదోర్నాల :అంతర్జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా పెద్ద బొమ్మలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా కోఆర్డినేటర్ ఎం సజీవరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులకు డిబేట్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దోర్నాల ఫారెస్ట్ రేంజర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ అడవుల యొక్క ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ఎం సజీవరాజ, ఉపాధ్యాయులు శ్రీను, బాబావాలి, కరీం, మల్లికార్జున, నారాయణ, రంగమ్మ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేల ముసుగులో రౌడీయిజం

వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి విమర్శ

ప్రజాశక్తి- ఒంగోలుసబర్బన్

తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్యేలమన్న ముగుసులో రౌడీయిజం చేస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి విమర్శించారు. సంతనూతలపాడు నియోజకవర్గానికి చెందిన వైసిపి నాయకులు జిల్లా పార్టీ కార్యక్రమంలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జంకె వెంకట రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్‌పై దౌర్జన్యానికి పాల్పడం, సంతనూతలపాడు ఎమ్మెల్యేపై దాడి చేయడం దుర్మర్గమన్నారు. అసెంబ్లీలో ఇలాంటి ఘటనలకు పాల్పడం మంచి పద్దతి కాదని ఆయన హితువు పలికారు. టిడిపి ఎమ్మెల్యే తీరుతో అసెంబ్లీ విలువలు దిగజారుతున్నాయనిఆవేదన వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా 2024లో తిరిగి వైఎస్.జగన్‌హన్‌రెడ్డి సిఎం అవుతారని ఆయన పేర్కొన్నారు. సంతనూతలపాడు నియోజక వర్గ నాయకులు దుంపా చెంచిరెడ్డి, వేమా శ్రీను, మారెళ్ల బంగారు బాబు, ఇనగంటి పిచ్చిరెడ్డి, బుల్లెట్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబుపై కొండపి ఎమ్మెల్యే స్వామి దాడి చేయడాన్ని ఖండించారు. అనంతరం మంగమూరు రోడ్డు బైపాస్ వద్ద టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను దహనం చేశారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

అసెంబ్లీలో టిడిపి ఎమ్మెల్యేల తీరును నిరసిస్తూ వైసిపి నాయకులు స్థానిక మిరియాల పాలెం సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు.నల్లబ్యాడ్జీలు ధరించి బ్లాక్‌డే అని ప్రకార్డులు ప్రదర్శించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి,



మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి

ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, వైసిపి నాయకులు కఠారి శంకర్, గంటా రాము, తమ్మినేని మాధవి తదితరులు పాల్గొన్నారు. **మద్దిపాడు :** అసెంబ్లీ సంతనూలపాడు ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్‌బాబుపై టిడిపి ఎమ్మెల్యేల దాడిని నిరసిస్తూ వైసిపి నాయకులు ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ అప్పారావు, జడ్‌పిటిసి తేళ్ల భాగ్యలక్ష్మి, వైస్ ఎంపిపి వెంకట్రావు, నర్రా సురేష్, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. **మార్కాపురం :** రాష్ట్ర శాసనసభలో టిడిపి ఎమ్మెల్యేల బరితెగింపు చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో టిడిపి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి మురారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శాసనసభలో సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకర్‌బాబుపై టిడిపి ఎమ్మెల్యేల దాడి ఆయన ఖండించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పీకర్ తమ్మినేని సీతారాంపై కూడా దాడికి వెనుకాడలేదన్నారు. టిడిపి ఎమ్మెల్యేలు ఆ పార్టీ అధినేత చంద్రబాబు ఆదేశాలతోనే అసెంబ్లీలో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, వైసిపి ఎస్‌సి సెల్ నాయకులు ఎం.ఉత్తమ్‌కుమార్, కురాటి చెన్నకేశవులు, బూదాల సతీష్, బీసీ నాయకులు చాతరాజుపల్లి శ్రీనివాసులు, దొండపాటి ఏడుకొండలు, మహిళా నాయకురాలు నందిగం సుష్మితా భూషణకుమారి పాల్గొన్నారు. టంగుటూరు : శాసనసభలో కనీస విలువలు పాటించకుండా ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆక్షేపణీయమని వైసిపి నియోజకవర్గ నాయకులు పేర్కొన్నారు. అసెంబ్లీలో కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి వ్యవహరించిన తీరు సరి కాదంటూ నాయకులు ర్యాలీ నిర్వహించారు. తొలుత బొమ్మల సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళు లర్పించి అక్కడి నుంచి ర్యాలీగా కొండపి రోడ్డులో వైసిపి కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కొండపి ఎమ్మెల్యే డాక్టర్ స్వామి, వైసిపి ఎమ్మెల్యే సుధాకర్ బాబుపై దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆరోపించారు. అసెంబ్లీలో గుండాయిజం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ స్వామిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, కొండపి ఎఎంసి చైర్మన్ ప్రతినిధి గోగినేని వెంకటేశ్వర్లు , జెసిఎస్ మండల కన్వీనర్ చింతపల్లి హరిబాబు, నాయకులు బీనీడి ఉదయ్ కుమార్, కొమ్ము ప్రభుదాసు, మేదరమెట్ల భరత్ రెడ్డి, కొమ్ము సురేంద్ర, గొల్లపూడి సునీత, యనమల మాధవి, సామంతుల రవిరెడ్డి, షేక్ సలీం బాషా తదితరులు పాల్గొన్నారు.

వడగండ్లవానకు దెబ్బతిన్న పంటలు పరిశీలన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఇటీవల కురిసిన వడగండ్ల వానకు మండల పరిధిలోని కనపర్తి గ్రామంలో దెబ్బతిన్న మినుము, వరి పంట, కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం రాసులను వ్యవసాధికారులు మంగళవారం పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మ పీడీ, జిల్లావనరుల కేంద్రం సమన్వయకర్త కె.అన్నపూర్ణ మాట్లాడుతూ వడగండ్ల వానకు పంటలు దెబ్బతినడంతో రైతులు నష్టపోయారన్నారు. కోతకు వచ్చిన ధాన్యం రాలిపోయినట్లు తెలిపారు. ఓదెలపై ఉన్న ధాన్యం మొలకెత్తకుండా 50 గ్రాముల ఉప్పును ఒకలీటరు నీటికీ కలిపి పిచికారీ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతుందని, దీంతో ధాన్యాన్ని రోడ్లపై పోసి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఈ సందర్భంగా రైతులు పీడీ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన పీడీ ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని అధికారులకు



వరిపైరును పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

సూచించారు. అనంతరం అమ్మనబ్రోలులో కల్లాల్లో ఉన్న మిర్చిని పరిశీలించారు. మిర్చి దెబ్బతిన్న కుండా తీసుకోవాల్సిన చర్యలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎఒ వెంకట్రావు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయశాఖ అధికారి వీరగంధం వెంకట శేషమ్మ, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

ధ్వని పుట్టించే సైలెన్సర్లపై ఉక్కుపాదం

ఒంగోలు క్రైం : అధిక శబ్ధంతో ధ్వని పుట్టించే సైలెన్సర్లపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అద్దంకి బస్టాండ్ కూడలి వద్ద ఎక్కువ శబ్ధంతో ధ్వని పుట్టించే సైలెన్సర్లను మంగళవారం రోడ్డురోలర్‌తో తొక్కించి ధ్వసం చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిఎస్‌పి మాట్లాడుతూ ద్విచక్రవాహనాలకు కంపెనీ ఇచ్చిన సైలెన్సర్లు కాకుండా ఎక్కువ శబ్ధ వచ్చే వాటిని ఏర్పాటు చేసి రోడ్డుపై ప్రజలకు అసౌకర్యం కలిగించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఎక్కువ శబ్ధంతో ధ్వని పుట్టించే సైలెన్సర్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. గత నాలుగు నెలల్లో ఎక్కువ శబ్ధంతో ధ్వని పుట్టించే సైలెన్సర్లను ఏర్పాటు చేసిన సుమారు 150 వాహనాలను గుర్తించి జరిమానా విధించినట్లు తెలిపారు. ఆ వాహనాల సైలెన్సర్లను తొలగించినట్లు తెలిపారు. అవి పనికి



సైలెన్సర్లను రోలర్‌తో తొక్కిస్తున్న దృశ్యం

రాకుండా రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేకంగా వాహనాలు నడిపితే వాటిని సీజ్ చేస్తామని తెలిపారు. ప్రతిరోజూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అస్లాంబాషా, ఎఎస్ఐలు వినోద్, సుబ్బారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

23న రక్తదాన శిబిరం

మార్కాపురం : భగత్‌సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని మార్కాపురం ప్రెస్‌క్లబ్, ప్రజా సంఘాలు సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల23న రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరం ద్వారా యువత నుంచి భారీ స్థాయిలో రక్తం సేకరించాలనే లక్ష్యంతో మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ప్రజా సంఘాలు సమావేశం నిర్వహించాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో గర్భిణులు, రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులు రక్తం కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు డి.మోహన్‌రెడ్డి, సిఐటియు నాయకులు డి.సోమయ్య, డివైఎఫ్ఐ నాయకులు ఏనుగుల సురేష్ కుమార్, ఎంపిజె రాష్ట్ర నాయకులు షేక్ రజాక్, ఎంఆర్‌పిఎస్ నాయకులు కాలేబు, మాల మహానాడు నాయకుడు నూతలపాటి దేవరాజు, ఎస్ఐఒ మార్కాపురం డివిజన్ నాయకులు షేక్ ఖాలీదు, రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్ నరసింహారావు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు వేశపోగు సుదర్శన్, ఎస్ఎఫ్ఐ నాయకులు లోకేష్, విజయ్ కుమార్, ప్రజానాట్యమండలి నాయకులు పి.రూబేను, కెవిపిఎస్ నాయకుడు జవ్వాజి రాజు పాల్గొన్నారు.

చలో పార్లమెంట్ కరపత్రం ఆవిష్కరణ

సంతనూతలపాడు రూరల్ : ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 5 న తలపెట్టిన చలో పార్లమెంట్ కార్యక్రమానికి ఉపాధి కూలీలంతా తరలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు కోరారు. మండల పరిధిలోని ఆర్. లక్ష్మీపురంలో చలో పార్లమెంట్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం కూలీలు పాల్గొన్నారు. **మద్దిపాడు :** ఉపాధి కూలీల సమస్యల పరిష్కారం కోసం వచ్చేనెల 5న తలపెట్టిన చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయకార్మిక మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు కోరారు. మండల పరిధిలోని బసవన్నపాలెం మిర్చి కోత కూలీలను కలసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరమ్మ, సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రాగిజావ పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి-వేటపాలెం

వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీ కొత్తపేటలోని జడ్పీ హైస్కూల్లో రాగిజావ పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమలాదేవి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారమైన రాగి జావను మంగళవారం నుంచి జగనన్న గోరుముద్దతో కలిపి ఇస్తున్నట్లు తెలిపారు. ఈ రాగి జావ విద్యార్థులకు బలమైన పౌష్టికాహారమని, ఎముకలు, దంతాలు, రక్తం పెరుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. వారంలో మూడు రోజులు జగనన్న గోరుముద్దతోపాటు బెల్లంతో కూడిన రాగి జావ, మూడు రోజులు జగనన్న గోరుముద్దతోపాటు చిక్కీ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎంపీడీవో శర్మ, స్కూల్ కమిటీ చైర్మన్ విక్టోరియా సురేష్, ఉపాధ్యాయులు జి సుమన్, హేమంత్ కుమార్, నాగేంద్రరావు, సరళ కుమారి, శివప్రసాద్, కమిటీకి చెందిన కనపర్తి దానయ్య, దొప్పలపూడి విజయ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె: రాగిజావతో ఆరోగ్యపరంగా అనేక ప్రయోజనాలు ఉన్నాయని, జగనన్న గోరుముద్ద-రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రేపల్లె మండలం పెనుమూడి గ్రామ సర్పంచ్ దారం విజయ్ ఎంపీయూపీఎస్ స్కూల్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం విద్యా శాఖ అధికారులతో కలిసి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రాగిజావ అందించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ విజయవర్ధని, ప్రధానోపాధ్యాయులు విజయశ్రీ, వార్డు మెంబర్ కొక్కిలిగడ్డ నాగబాబు, బాలబాలికలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పిట్టలవాని పాలెం: జగనన్న గోరుముద్దలో భాగంగా వారంలో 3 రోజులు రాగి జావ పంపిణీ కార్యక్రమం మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో మంగళవారం నిర్వహించారు. పిట్టలవానిపాలెం మండల పరిషత్ ఉపాధ్యక్షులు చేబ్రోలు కృపానందం, తల్లిదండ్రులు కమిటీ చైర్మన్ దాసి సుజాత, ఉపాధ్యాయులు అమరనాథ్, రమేష్, సచివాలయ ఎఎన్ఎం ప్రేమ కుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రక్తహీనతతో బాధపడే పిల్లలకు రాగి జావతో మంచి మేలు చేకూరుతుందని, ఎముకలు దృఢంగా అవుతాయని అన్నారు.

చీరాల: విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఎమ్మెల్యే కరణం బలరాం అన్నారు. మంగళవారం రామకృష్ణాపురంలోని ఎంఎస్ఎ ప్రైమరీ స్కూల్ పూర్వ విద్యార్థి మీనా స్కూల్లోని విద్యార్థులకు గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్లాసుల దాత పూర్వ విద్యార్థి మీనాను చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి అభినందించారు. చీరాల ఎంఎస్ఎ ప్రైమరీ స్కూల్, రామకృష్ణాపురంలోని రోటరీ క్లబ్ ఆఫ్ క్షీరపురి చీరాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వారానికి మూడు రోజులు రాగి జావ కార్యక్రమాన్ని మరియు 100 స్టీల్ గ్లాస్‌ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథి, చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి హాజరై పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, చీరాల ఎంఈఓ డి నాగేశ్వరరావు, గ్లాసుల దాత పూర్వ విద్యార్థి మీనా, నన్నపనేని రామకృష్ణ, నాగమల్లేశ్వరరావు బాచిన, అడ్డగడ్డ మల్లికార్జునరావు, శ్రీ కామాక్షి హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు, రావి రమణారావు, రామకృష్ణాపురం వైసీపీ నాయకులు నల్లూరి బ్రహ్మం, భాస్కరరావు, కేబుల్ కృష్ణ, అందే సుబ్బారాయుడు, పసుపులేటి కోటేశ్వరరావు, మండ గిరీష్, శివ, పసుపులేటి సమర, కిరణ్‌రెడ్డి మున్నం, వంగర రమణ, గంజి రాజు, భత్తుల అనిల్, కీర్తి వెంకటరావు, స్థానిక నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బలరాం

ఫోటో రైట్ అప్: విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేస్తున్న గ్రామ సర్పంచి దాతలు

బల్లికురవ రూరల్: జగనన్న గోరుముద్దలో భాగంగా కొణిదెన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కొణిదెన యజ్ఞ నారాయణ మెమోరియల్ తరపున యజ్ఞ నారాయణ మనవరాలు అక్కరాజు అంజని దీప్తి 200 గ్లాసులు, గ్రామ సర్పంచ్ లేపాక్షి విష్ణు వాసులు 250 గ్లాసులు జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావ తాగేందుకు విద్యార్థులకు అందించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తన్నీరు చిన్న రామాంజనేయులు, గ్రామ సర్పంచ్ లేపాక్షి విష్ణువాసులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కారంచేడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాల పిల్లలకు మంగళవారం ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా రాగి జావ కార్యక్రమాన్ని మండలంలోని దగ్గుబాడు గ్రామ పంచాయతీలో పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం నాడు రాగి జావ పంపిణీ జరిగింది. దగ్గుబాడు గ్రామ పంచాయతీ సర్పంచి గేర రవీంద్రనాథ్ ఠాగూర్, కార్యదర్శి జోష్ణ ప్రారంభించారు. గ్రామంలోని ఉర్దూ పాఠశాల, మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దగ్గుబాడు ఎంపీపీ మెయిన్ పాఠశాల హెచ్ఎం భవనం శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ పాఠశాల హెచ్ఎం మల్లికార్జున, ఉర్దూ పాఠశాల హెచ్ఎం వాసు, దగ్గుబాడు సొసైటీ ప్రెసిడెంట్, ఉపాధ్యాయులు పుష్పలత, నిర్మల తదితరులు ఉన్నారు.

సంతమాగులూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మంగళవారం నుంచి పాఠశాలలోని విద్యార్థులకు అమలు చేస్తున్న కాల్షియం, ఐరన్ పుష్కలంగా ఉండి పోషక విలువలు కలిగిన రాగిజావను పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి తాగాలని మండల విద్యా శాఖాధికారి వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. మంగళవారం సంతమాగులూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు రాగిజావను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వై యలమంద, ఎంపీడీవో సాంబశివరావు, చైల్డ్ రైట్స్ కమిషన్ మెంబర్ బత్తుల పద్మావతి, ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు, సర్పంచి జమ్ముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేస్తున్న పెనుమూడి గ్రామ సర్పంచ్ విజయ్

ఇంకొల్లు రూరల్: ఇంకొల్లు నల్లమోతు రామానుజమ్మ, వెంకట సుబ్బారావు బాలికోన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్దలో భాగంగా రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపిటిసి సభ్యులు రావి పేరయ్య, షేక్ హాయేషా బుడే పిల్లలకు రాగిజావ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి విద్యార్థులకు చేస్తున్న పలు పథకాలను గురించి ఈ సందర్భంగా వివరించారు. సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి ఉదయకుమారి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పేరంట్స్ కమిటీ చైర్మన్ కె మల్లిఖార్జునరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్చూరు: రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్దలో భాగంగా వారంలో మూడు రోజులు ఉదయం పూట రాగిజావ ఇస్తున్నట్లు ఎంపిడిఓ లక్ష్మీదేవి తెలిపారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో రాగిజావ పంపిణీని ఆమె ప్రారంభించారు. మండల విద్యాశాఖాధికారి డి నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు రక్తహీనత లేకుండా చూసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు కొల్లా సుభాష్‌బాబు, మండల కోఆప్షన్ సభ్యులు కాలేషావలి, కాంప్లెక్స్ చైర్మన్ ఈదర రాజశేఖర్, ఉపసర్పంచ్ గాదె సురేష్, ఎంపిటిసి సభ్యురాలు హృదయకుమారి, కోట శ్రీనివాసరావు, పాఠశాల చైర్మన్ షేక్ బాజి, ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: రాగి జావ తాగేందుకు విద్యార్థులకు అవసరమైన 200ల స్టీల్ గ్లాసులను మంగళవారం టిఎం రావు ఉన్నత పాఠశాలకు దాతలు అందజేశారు. గ్రామానికి చెందిన బట్టు వెంకటేశ్వరరావు కుమారులు బట్టు నాంచారయ్య, రాము, పోతురాజు వితరణగా వీటిని పాఠశాల హెచ్ఎం రామకోటేశ్వరరావుకు అందించారు. అలాగే బిఆర్ పాఠశాలలో సర్పంచ్ దారా రవికిరణ్మయి, కోనేటిపురంలో సర్పంచ్ మోర్ల వెంకటేశ్వరమ్మ రాగి జావను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్లే రాంప్రసాద్, పాఠశాల కరస్పాండెంట్ పి మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

రిజర్వేషన్‌తో పాటు శీఘ్ర దర్శనం

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి పరిసర ప్రాంత ప్రయాణికులకు మరియు భక్తజనం లోకానికి అద్దంకి ఆర్టీసీ డిపో విజ్ఞప్తి ఇటీవల ఏపీఎస్ఆర్టీసీ వారు రిజర్వేషన్ టికెట్‌తో పాటు శ్రీశైలం మహాక్షేత్రం శీఘ్ర దర్శనం, అతి శీఘ్ర దర్శనం సౌకర్యాన్ని ఏపీఎస్ఆర్టీసీ వారికి కల్పించారని డిపో మేనేజర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అద్దంకి నుంచి శ్రీశైలంనకు సాధారణ చార్జీ 385 రూపాయలు కాగా 555 రూపాయలు చెల్లించిన ప్రయాణికులకు శీఘ్ర దర్శనం లభిస్తుందని తెలిపారు. 705 రూపాయలు చెల్లించిన ప్రయాణికులకు అతి శీఘ్ర దర్శనం లభిస్తుందని అన్నారు. ఒంగోలు నుంచి శ్రీశైలంనకు సాధారణ చార్జి రూ.340 కాగా రూ.510 చెల్లించిన ప్రయాణికులకు శీఘ్ర దర్శనం లభిస్తుందని అన్నారు.. రూ.660 చెల్లించిన బస్సు ప్రయాణికులకు అతి శీఘ్రదర్శనం లభిస్తుందని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు పంపిణీ

ప్రజాశక్తి-చీరాల: పదో తరగతి విద్యార్థులు బాగా చదువుకొని, ఉన్నత ఫలితాలను సాధించాలని, విద్యార్థులను ఉపాధ్యాయులు సామాజిక బాధ్యత కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దాలని శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. మంగళవారం వేటపాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపేట నందు రోటరీ క్లబ్ క్షీరపురి చీరాల వారి సహకారంతో 10వ తరగతి విద్యార్థులకు 200 ప్యాడ్లు, పెన్నులను అందజేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పాల్గొన్నారు. విద్యార్థులందరూ ఇష్టంతో చదువుకొని పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా రోటరీ క్లబ్ క్షీరపురి సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నాగవర్ధిని, నన్నపనేని రామకృష్ణ, నాగమల్లేశ్వరరావు బాచిన, అడ్డగడ్డ మల్లికార్జునరావు, శ్రీ కామాక్షి హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు, రావి రమణారావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి క్రిష్ణ హాస్పిటల్‌లో ఉచిత ఓపి



డాక్టర్ కృష్ణారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్: స్థానిక సుందరయ్య భవనం రోడ్డులోని క్రిష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 15వ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని ఉగాది నుంచి దసరా వరకు ఉచిత ఓపితో పాటు ల్యాబ్ పరీక్షలలో, వైద్య పరీక్షలలో, మందులలో రాయితీ ఇవ్వనున్నట్లు హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎం కృష్ణారావు పేర్కొన్నారు. హాస్పిటల్ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం డాక్టర్ ఎం కృష్ణారావు మాట్లాడుతూ హాస్పిటల్ 15వ వార్షికోత్సవంతో పాటు, తన తండ్రిగారైన ముండ్లమూడి అంజయ్య గారి 12వ వర్ధంతిని పురస్కరించుకొని ముండ్లమూరి అంజయ్య మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ఓపి, వైద్య పరీక్షలలో రాయితీలు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. డాక్టర్ మాట్లాడుతూ షుగర్ అనేది వ్యాధి కాదని, అయితే దానిని సక్రమంగా నియంత్రించలేని కారణంగా కిడ్నీ, గుండె, కంటి, ఊపిరితిత్తులు, మెదడు సంబంధిత భాగాలపై, కాలి గాయాలపై దుష్ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల షుగర్‌ను నియంత్రణలో పెట్టుకోవాలన్నారు. తెల్లకార్డుదారులకు, పేదలకు, సీనియర్ సిటిజెన్లకు, గర్భిణులకు, చిన్నారులకు, రిక్షా, ఆటో కార్మికులకు, పారిశుధ్య కార్మికులకు, ఉపాధి హామీ కార్మికులకు, రైతులకు, పోలీసులకు, వికలాంగులకు, మిలిటరీ కుటుంబ సభ్యులకు, జర్నలిస్టు కుటుంబ సభ్యులకు, ఉపాధ్యాయ కుటుంబ సభ్యులకు, చర్చి పాస్టర్లకు, దేవాలయ పూజారులకు, మసీదు ఇమామ్, మౌజన్‌లకు, మత్స్యకారులకు, కూలీలకు ఉచిత ఓపితోపాటు వైద్య పరీక్షలలో రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలో మందులు తెచ్చుకునే వారికి సైతం షుగర్ వ్యాధికి ఉచిత ఓపిపై ఉచిత వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే కళ్లు, కిడ్నీ, గుండె, బిపి, థైరాయిడ్, ఎముకలు, జనరల్ శాస్త్ర చికిత్సలు, పెయిన్ మేనేజ్మెంట్, షుగర్ కాలి గాయాలు, సిజేరియన్ ఆపరేషన్, జనరల్ సర్జరీలు అతి తక్కువ ఖర్చుతో చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శనగల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని చందలూరు, పంగులూరు గ్రామాల్లో శనగల కొనుగోలు కేంద్రాలను, వైసీపీ అద్దంకి నియోజకవర్గం, ఇన్చార్జి శాప్ నెట్ చైర్మన్, బాచిన కృష్ణ చైతన్య మంగళవారం ప్రారంభించారు. చందలూరులో రైతు భరోసా కేంద్రం వద్ద, పంగులూరులో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ, మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం శనగలను కొనుగోలు చేయిస్తుందని, ధర కూడా క్వింటా 5,335 రూపాయలు ఉందని, రైతుకు ఈ ధర గిట్టుబాటు అవుతుందని కృష్ణ చైతన్య చెప్పారు. స్థానిక వ్యవసాయ పరపతి సంఘాలు ఈ కొనుగోలును పర్యవేక్షిస్తాయని అన్నారు. రైతులు తమ శనగలను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని గిట్టుబాటు ధరలు పొందాలని ఆయన కోరారు. అయితే రైతులు తమ పంటలను కొంతమంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, పంగులూరులో 150 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోగా, 19 మందికి మాత్రమే కొనుగోలు తేదీలు వచ్చాయని, అవి కూడా ఈ నెల 17వ తేదీన కొనాల్సి ఉండగా, కొనుగోలు జరగలేదని కొంతమంది రైతులు చెప్పారు. జిల్లా మార్క్ ఫెడ్ అధికారులను ఈ విషయమై ప్రస్తావించగా, ప్రస్తుత వాతావరణం అనుకూలంగా లేకపోవడం వలన ఈ నెల 23వ తేదీ నుంచి కొనుగోలు చేస్తామని చెప్పారు. రైతులు తమ పంటను పొలం నుంచి కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకురావడానికి అయిన ఖర్చును, కొనుగోలు కేంద్రం వద్ద దిగుమతి, జల్లెడ, గోతాలకు పట్టుట, కాటా, లారీలకు లోడ్ చేసే వరకు అయ్యే ఖర్చును రైతే భరించాల్సి ఉంటుందని చెప్పారు. పంగులూరు సొసైటీ అధ్యక్షులు రావూరి రంగారావు, కొప్పెరపాడు సొసైటీ అధ్యక్షులు గొల్లపూడి నాగేశ్వరరావు, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిని వెంకటసుబ్బారావు పాల్గొన్నారు.

రేపల్లె బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-రేపల్లె



డిక్లరేషన్ తీసుకుంటున్న నూతన కార్యవర్గం

రేపల్లె న్యాయవాదుల సంక్షేమ సంఘం 2023-24 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది జి ప్రశాంత్ కుమార్ తెలిపారు. స్థానిక బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు. అధ్యక్షుడుగా కేశన వెంకట గోపాలరావు 72 ఓట్ల మెజారిటీ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ స్థానంలో దివి శ్రీనివాసహరికుమార్ 103 ఓట్లతో గెలుపొందినట్లు, వైస్ ప్రెసిడెంట్ మెండు వెంకట సుబ్బారావు, జనరల్ సెక్రటరీకి ఎన్ పోతురాజు, జాయింట్ సెక్రటరీకి కేజీఎల్ శ్రీనివాసరావు, లైబ్రేరియన్ మోర్ల కృష్ణారావు, ట్రెజరర్ టీఎస్ దీనరాజ్, మహిళా రిప్రజంటేటివ్‌గా కె శ్రీవాణి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పీజే ప్రకాష్, యెండూరి రాజేష్, ఎసీఎం రబ్బాని, యార్లగడ్డ ధర్మతేజ, గుమ్మడి కుమార్‌బాబు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం 2023-24 సంవత్సరానికి గాను ఏకగ్రీవంగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగినందుకు సభ్యులకు ప్రశాంత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం వారికి డిక్లరేషన్లో పత్రాలు అందజేశారు.

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

- రీ సర్వేపై దృష్టి పెట్టండి - అధికారులకు కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ పనులు దాదాపు తుది దశకు చేరటంతో పెండింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేసి రెవెన్యూ యంత్రాంగం మొత్తం రీసర్వేపై మరింత దృష్టి పెట్టాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చెప్పారు. భూసేకరణ సంబంధిత అంశాలపై మంగళవారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుంచి వెళుతున్న రోడ్డు. రైలు మార్గాల నిర్మాణం, విస్తరణకు భూసేకరణ పనులు 90 శాతానికి పైగా పూర్తయ్యాయన్నారు. మిగతా పనులను కూడా వేగవంతం చేయాలన్నారు. స్టోన్ ప్లాంటేషన్, అవసరమైన సర్వే కార్యక్రమాలు చేపడుతున్న సమయంలో ప్రాజెక్ట్ అధికారులతో పాటు తహశీల్దార్లు కూడా క్షేత్రస్థాయిలోనే వారితోపాటు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయాలపై రైతులకు ముందుగానే సమాచారం ఇవ్వాలన్నారు. అర్హులైన భూనిర్వాసితులకు ప్రభుత్వం విడుదల చేసిన డబ్బులను త్వరగా వారికి పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియను త్వరగా ముగించి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న రీసర్వే కార్యక్రమంలో రెవిన్యూ యంత్రాంగం మరింత సమయం కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా క్షేత్రస్థాయి సిబ్బంది మరింత భాగస్వామ్యమయ్యేలా తహశీల్దార్లు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిషోర్, డిఆర్ఒ బి. చిన ఓబులేసు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలు విశ్వేశ్వరరావు, సందీప్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆయా మండలాల తహశీల్దార్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

పిల్లల సంపూర్ణ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- కలెక్టర్ దినేష్‌కుమార్ - విద్యార్థులకు రాగి జావ పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నాణ్యమైన విద్యతోపాటు పిల్లల సంపూర్ణ ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. 'జగనన్న గోరుముద్ద' పథకంలో భాగంగా విద్యార్థులకు రాగిజావ అందించే కార్యక్రమాన్ని మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. వీడియోకాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల్లో అధునాతన వసతులు కల్పించడంతో పాటు జగనన్న గోరుముద్ద పథకం ద్వారా విద్యార్థులకు ప్రతిరోజూ మధ్యాహ్నం రోజుకు ఒక రకం పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. దీనికి అదనంగా రక్తహీనతను నివారించి శారీరకంగా మరింత దృఢంగా ఉండడానికి ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రతి మంగళ, గురు, శనివారాలలో ఉదయం పూట రాగిజావను కూడా విద్యార్థులకు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో విద్యారంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్, జడ్పీ ఛైర్‌పర్సన్, ఒంగోలు మేయర్ ఈ సందర్భంగా విద్యార్థులకు రాగిజావను అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కె.కనకారావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్మన్ మీనాకుమారి, డిఇఒ రమేష్, పిఇఒ సామా సుబ్బారావు, ఎ.ఎల్.ఎస్. జిల్లా కోఆర్డినేటర్ వి.సుబ్బారావు, ఒంగోలు ఎంపిపి పి.మల్లిఖార్జున్‌రెడ్డి, ఎంఇఒ కిషోర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.


బాపట్లలో రాగి జావ తాగుతున్న విద్యార్థులు

ఆరోగ్యానికి రాగిజావ ఎంతో మేలు

బాపట్ల జిల్లా: ప్రభుత్వం పంపిణీ చేసే రాగిజావ చిన్నారుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తోందని కలెక్టర్ కె.విజయకృష్ణన్ తెలిపారు. జగనన్న గోరుముద్దలో భాగంగా బడిపిల్లలకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. విద్యార్థులనుద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్నిచ్చారు. అనంతరం కలెక్టర్ విజయకష్ణన్, బాపట్ల, చీరాల శాసనసభ్యులు కోన రఘుపతి, కరణం బలరామకష్ణమూర్తి కలిసి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులకు రాగిజావను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ చిన్నారులకు ఇచ్చే రాగిజావ ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో రాగిజావను తయారుచేసి విద్యార్థులకు వేడిగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఏ.పి మార్కెటింగ్ కమిటీ సలహాదారులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి పి.వి. రామారావు, డిప్యూటీ డి.ఇ.ఒ జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దాతృత్వం చాటిన గీతాంజలి విద్యార్థులు

మానసిక వికలాంగులకు భోజనం ఏర్పాటు

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని సంజీవరెడ్డి నగర్‌లోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు దాతత్వం చాటారు. పాఠశాల విద్యార్థులు పోగు చేసిన రూ.4 వేలతో ఎవరికైనా సహాయం అందించాలని యోచించారు. ఆ పోగు చేసిన సొమ్ముతో కొత్తపల్లి రోడ్డులోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులకు మంగళవారం భోజనం సమకూర్చారు. అవసరమైన సామాగ్రి అందజేశారు. కార్యక్రమాన్ని కరస్పాండెంట్ పీవీ.సుబ్బారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ ఎస్.శ్రీనివాసులు, స్ఫూర్తి పాఠశాల నిర్వాహకులు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుండి 'మీ మాట..నా బాట'

ప్రజాశక్తి-బాపట్ల

ఉగాది నుండి బాపట్ల నియోజకవర్గంలో చేపట్టబోయే 'మీ మాట - నా బాట' కార్యక్రమం పిట్లవానిపాలెం మండలం, మంతెనవారిపాలెం గ్రామం నుండి ఆరంభమవుతుందని తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ బాధ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నరేంద్రవర్మ మాట్లాడుతూ మీ మాట - నా బాట ద్వారా ఇంటింటికీ వెళ్లి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక నియోజకవర్గ అభివద్ధికి ప్రణాళికలు, ప్రజాసంక్షేమానికి అమలు చేసే పథకాలు రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. అల్లూరు నరసింహస్వామి దేవస్థానం నుండి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. ఆరు నెలల్లో నియోజకవర్గంలో 90 వేల ఇళ్లకు వెళ్లి మహిళల కోసం ప్రత్యేకంగా తెప్పించిన చీరను, నిత్యావసర వస్తువులు తెచ్చుకొనే సంచి, కరపత్రం అందజేస్తామన్నారు.

'వెలిగొండ'పై 29న ఒంగోలులో సదస్సు

హాజరుకానున్న వివిధ పార్టీల ముఖ్య నేతలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుపై ఈ నెల 29న బుధవారం ఉదయం 10 గంటలకు ఎపి అభివృద్ధి అధ్యయన కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలులోని మల్లయ్యలింగం భవన్ లో సదస్సు నిర్వహిస్తున్నట్లు శాసనమండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణరావు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. స్థానిక జనచైతన్య వేదిక కార్యాలయంలో మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర బడ్జెట్లో కేవలం 5 శాతం నిధులను మాత్రమే నీటిపారుదల ప్రాజెక్టులకు కేటాయించారన్నారు. వెలిగొండ ప్రాజెక్టు కోసం రూ.100 కోట్లు ఇవ్వడం అన్యాయం అన్నారు. 2004 నుండి 2014 వరకు రాష్ట్ర బడ్జెట్లలో 15 శాతం నిధులు కేటాయించగా ఇటీవల గణనీయంగా తగ్గించారని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం ఆవశ్యకతను వివరించేందుకు ఈ నెల 29న జరిగే సదస్సులో కాంగ్రెస్ పార్టీ మీడియా రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి, శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నే పల్లి లక్ష్మీనారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ప్రసంగిస్తారని వారు తెలిపారు.


మాట్లాడుతున్న డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు

ఇన్‌ఫ్లూయెంజా వైరస్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జనవిజ్ఞానవేదిక ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక ది కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ హాలులో ఇన్‌ఫ్లూయెంజా వైరస్‌పై అవగాహనా సదస్సు మంగళవారం జరిగింది. జనవిజ్ఞానవేదిక ప్రకాశం జిల్లా శాఖ అధ్యక్షులు చిట్టెం వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు వైరస్ రూపాంతరం, మ్యుటేషన్‌కు మూటేషన్‌కు ఉన్న తేడాను వివరించారు. మనిషి జంతువులకు దగ్గరైన కారణంగా జంతువుల నుండి జబ్బులు మనిషికి వ్యాపిస్తున్నాయన్నారు. ఆధ్యాత్మికం, మందులు, లాక్‌డౌన్ ఆపలేని జబ్బులను వ్యాక్సిన్ ఆపగలుగుతుందన్నారు. వైరస్ వ్యాప్తిని గుడ్డ మాస్కులు కొంత వరకు మాత్రమే రక్షణ కల్పించగలవన్నారు. దాదాపు 90 శాతం రక్షణ కల్పించే సర్జికల్ మాస్క్ లేదా ఎన్95 మాస్క్ వాడటం మంచిదన్నారు. కార్యక్రమంలో కొల్లా మధు, కంచెర్ల వెంకటేశ్వర్లు, జిల్లెల వెంకటేశ్వర్లు, చిన్నాజి, వివిధ సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.